TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 173 | ఎడిటర్ : ఎం. రమేష్ | శుక్రవారం, మే 24, 2024 | పేజీలు : 04 | వెల రూ. 5.00/-

## మాచర్ల ఘటనలో..
# అధికారుల సస్పెన్షన్

సకాలంలో సమాచారం ఇవ్వనందుకు ఇసి చర్యలు

పిన్నెల్లి అరెస్టుకు రంగంలోకి 8 పోలీస్ బృందాలు

త్వరలోనే అరెస్ట్ చేస్తామని వెల్లడించిన ముకేశ్ కుమార్ మీనా

టిడిపి నేతల పరామర్శలు సరికాదని వెల్లడి

ఈనెల 25 నుంచి స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలిస్తానన్న మీనా

అమరావతి,మే23(పీపుల్స్ మోటివేషన్):

మాచర్ల నియోజకవర్గం పరిధిలోని పాల్వాయిగేటు పోలింగ్ కేంద్రంలో ఈవీఎం ధ్వంసం చేసిన ఘటనలో సరైన సమాచారం ఇవ్వనందుకు విధుల్లో ఉన్న పీవో, ఏపీవోలను సస్పెండ్ చేయాలని ఆదేశాలిచ్చినట్టు సీఈవో ముకేశ్ కుమార్ మీనా తెలిపారు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని అరెస్టు చేసేందుకు ఎస్పీ, డీఎస్పీలతో 8 పోలీసు బృందాలు పని చేస్తున్నాయన్నారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్టు విషయంలో ఈసీ సీరియస్‌గా ఉందని, త్వరలోనే అరెస్టు చేసి తీరుతామని స్పష్టం చేశారు. మాచర్ల నియోజకవర్గంలో గాయపడిన కార్యకర్తల్ని పరామర్శించేందుకు తెదేపా నేతలు వెళ్లటం ఇప్పుడు మంచిది కాదని, ఇప్పుడిప్పుడే పరిస్థితులు అదుపులోకి వస్తున్నాయన్నారు. పరామర్శలకు ఈ సమయంలో వెళ్లొద్దని రాజకీయ నేతలకు విజ్ఞప్తి చేశారు.



2

## బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం

- 25న తుఫానుగా మారే అవకాశాలు
- అండమాన్ దీవులకు విస్తరించిన నైరుతి
- వాతావరణ శాఖ వెల్లడి

7



## మాచర్ల ఘటనపై తొలగని ఉత్కంఠత

- బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించిన పిన్నెల్లి
- నరసరావుపేటలో కొనసాగుతున్న గస్తీ

4

## నైట్ విజన్‌తో ఎ-130ఏ విమానం విజయవంతంగా ల్యాండ్

న్యూఢిల్లీ,మే23(పీపుల్స్ మోటివేషన్):

ఈస్టర్న్ సెక్టార్‌లోని అడ్వాన్స్‌డ్ ల్యాండింగ్ గ్రౌండ్‌లో నైట్ విజన్ గాగుల్స్‌ని ఉపయోగించి ఎ-130ఏ విమానాన్ని విజయవంతంగా ల్యాండ్ చేసి ఇండియన్ ఎయిర్ ఫోర్స్ మరో మైలురాయిని సాధించింది. ఈ విజయాన్ని ఐఏఎఫ్ ఎక్స్‌లో ప్రకటించింది. ఇందుకు సంబంధించి రెండు వీడియోలను షేర్ చేసింది. వ్యూహాత్మక ఎయిర్‌లిఫ్ట్, ఎయిర్‌క్రాఫ్ట్ ఇండక్షన్‌తో భారత వైమానిక దళ సామర్థ్యాలు గణనీయమైన వృద్ధిని సాధించాయి. ఈ విమానాలు కోవిడ్-19 మహమ్మారి సమయంలో వ్యాక్సిన్‌ల సరఫరాలో, ఉక్రెయిన్‌లో చిక్కుకుపోయిన భారతీయులను స్వదేశానికి రప్పించడంలో కీలకంగా వ్యవహరించాయి. ఎ-130ఏ అనేది రెండు పైలట్ ఫ్లైట్ స్టేషన్, షార్ట్ టేక్ ఆఫ్, ల్యాండింగ్ సామర్థ్యాలను కలిగి ఉన్న అత్యాధునిక విమానం. ఇది నైట్ విజన్ గాగుల్స్ ఇన్‌ఫ్రారెడ్ థర్మల్ ఇమేజరీని ఉపయోగించి అన్ని వాతావరణ పరిస్థితులను తట్టుకుని, పగలు రాత్రి కార్యకలాపాలకు వీలు కల్పిస్తూ పూర్తిగా సమీకృత డిజిటల్ ఏవియానిక్స్‌తో అమర్చి ఉంటుంది. వీటితోపాటు విమానంలో కలర్ మల్టీఫంక్షనల్ లిక్విడ్ క్రిస్టల్ డిస్‌ప్లేలు, హెడ్-అప్ డిస్‌ప్లేలు అధునాతన నావిగేషన్ సిస్టమ్‌లు, డ్యూయల్ ఇనర్షియల్ నావిగేషన్, ఉఖాలు ఉన్నాయి.



## భారత్‌ను విభజించి రెండు ముస్లిం దేశాలు చేసిన కాంగ్రెస్

- ముస్లిం ఓటు బ్యాంక్ కోసం ఇండియా కూటమి తహతహ
- దళితులు, గిరిజనలు రిజర్వేషన్లు యధాతథం
- నా ప్రాణం ఉన్నంత వరకు వాటిని ఎవరూ లాగేసుకోలేరు
- హర్యానా ప్రచరాంలో ప్రధాని మోడీ ఉద్వేగ ప్రసంగం

4

## ఆర్టీసీ కొత్త లోగోను విడుదల చేయలేదు

- సోషల్ మీడియాలో వస్తున్న ప్రచారం అబద్ధం: సజ్జన్నార్



హైదరాబాద్,మే23(పీపుల్స్ మోటివేషన్):

తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు టీఎస్ఆర్టీసీ పేరును టీజీఎస్ఆర్టీసీగా మార్చింది. అయితే, టీసీఎస్ఆర్టీసీ లోగో ఇదేనంటూ సోషల్ మీడియాలో విపరీతంగా ప్రచారం జరుగుతున్నది. ఈ క్రమంలో ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ స్పందించారు. కొత్త లోగో విషయంలో సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని స్పష్టం చేశారు. అధికారికంగా ఇప్పటివరకు కొత్త లోగోను సంస్థ విడుదల చేయలేదన్నారు. టీజీఎస్ఆర్టీసీ కొత్త లోగో అంటూ సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్న లోగో ఫేక్ అంటూ క్లారిటీ ఇచ్చారు. ఆ లోగోతో సంస్థకు ఎలాంటి సంబంధం లేదని.. కొత్త లోగోను సంస్థ రూపొందిస్తుందని ఆయన తెలిపారు. కొత్త లోగోను టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం ఇంకా ÷నైల్ చేయలేదన్నారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు టీఎస్ ఆర్టీసీ పేరును టీజీఎస్ఆర్టీసీగా మారుస్తూ మంగళవారం ఆర్టీసీ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు టీఎస్ఆర్టీసీ పేరును టీజీఎస్ఆర్టీసీగా మార్చామని సజ్జనార్ పేర్కొన్నారు. సలహాలు, సూచనలతో పాటు ఫిర్యాదులను కొత్త సోషల్

## ఛత్తీస్‌ఘడ్‌లో ఎన్‌కౌంటర్

ఇద్దరు మావోల హతం

రాయ్‌పూర్,మే23(పీపుల్స్ మోటివేషన్):

ఛత్తీస్‌గఢ్ నారాయణ్‌పూర్, బీజాపూర్ జిల్లాల సరిహద్దుల్లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఇప్పటి వరకు ఇద్దరు మావోయిస్టులు చనిపోయినట్లు అధికారిక సమాచారం అందుతోంది. మావోయిస్టుల కోసం సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. అబూజ్‌మడ్ రెక్వాయా అటవీ ప్రాంతంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. 800 మంది పోలీస్ బలగాలతో ఈ భారీ ఆపరేషన్ చేపట్టారు. మావోయిస్టులను పట్టుకునేందుకు భద్రతా దళాల సెర్చ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా చేపట్టిన కగార్ ఆపరేషన్ కొనసాగుతోంది. ఇదిలాఉంటే.. నక్సలైట్లను జనజీవన స్రవంతిలో కలిపేందుకు ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ సీఎం, హోంమంత్రి విజయ శర్మ నూతన ప్రయత్నం చేస్తున్నారు. గురువారం ఉదయం విజయ శర్మ నక్సలైట్లకు బహిరంగ పిలుపునిస్తూ లేఖ రాశారు. నక్సల్ పునరావాస విధానంలో మార్పు కోసం నక్సలైట్‌ల నుండి ప్రభుత్వం సూచనలు కోరింది. ప్రభుత్వం ముందు లొంగిపోయే నక్సలైట్లు తమ వివరాలు తెలిపేందుకు డిప్యూటీ సీఎం విజయ్ శర్మ ఈమెయిల్ ఐడీ, గూగుల్ ఫామ్‌ను విడుదల చేశారు. నక్సల్స్ నుంచి సూచనలు కోరుతూ ఈమెయిల్ ద్వారా విజ్ఞప్తులను స్వీకరిస్తోంది. మావోయిస్టుల లొంగుబాట్లను ప్రోత్సహించేలా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం చెబుతోంది.

## శ్రీ గోవిందరాజస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

వైభవంగా స్వామివారికి రథోత్సవం

తిరుపతి,మే23(పీపుల్స్ మోటివేషన్):

శ్రీ గోవిందరాజస్వామి వారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజైన గురువారం ఉదయం ఆలయ అధికారులు అంగరంగ వైభవంగా స్వామివారికి రథోత్సవం నిర్వహించారు. రథోత్సవం కర్ణాల వీధి, బేరి వీధి, గాంధీ రోడ్డు మీదుగా తిరిగి ఆలయ రథమండపం వరకు సాగింది. ఈ ఉత్సవంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు గోవిందనామస్మరణతో రథాన్ని లాగారు. అలాగే 10గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ గోవిందరాజ స్వామి వారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనాన్ని నిర్వహించారు. తిరుపతి శ్రీ గోవిందరాజస్వామి వారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలకు ఈ నెల 15వ తేదీ సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. కాగా విశాఖ శారదపీఠం పీఠాధిపతి స్వరూపానంద స్వామి.. తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ సంవత్సరం చాలా అద్భుతాలు జరుతాయన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని స్వామి వారిని ప్రార్థించానని స్వరూపానంద స్వామి తెలిపారు.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# దేశీయ స్టాక్ మార్కెట్లు కొత్త రికార్డులు

**గరిష్టస్థాయికి చేరుకున్న సూచీలు**

**ముంబై,మే23(పీపుల్స్ మోటివేషన్):**

దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం కొత్త రికార్డులను నెలకొల్పాయి. ఉదయం ఫ్లాట్‌గా మొదలైన సూచీలు ఆ తర్వాత దూసుకుపోయాయి. ఈ క్రమంలో సెన్సెక్స్, నిఫ్టీ జీవనకాల గరిష్ఠాలను తాకాయి. అదే సమయంలో సెన్సెక్స్ తొలిసారిగా 74,253 పాయింట్లు, నిఫ్టీ 22,950 పాయింట్ల ఎగువన ముగిశాయి. కేంద్రానికి అంచనాలకు మించి రిజర్వ్ బ్యాంక్ డివిడెండ్ ప్రకటించింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గతంలో ఎన్నడూ లేని విధంగా 2.11లక్షల కోట్లను చెల్లించేందుకు ఆమోదముద్ర వేసింది. దాంతో సూచీలు పరుగులు తీశాయని.. అదే సమయంలో ఎన్నికల ఫలితాలను దృష్టిలో పెట్టుకుని విదేశీ సంస్థాగత మదుపర్లు అమ్మకాలకు దిగుతూ వస్తున్నారు. తాజాగా దేశీయ మదుపరులతో పోలిస్తే మళ్లీ వారే కొనుగోళ్లకు కారణమని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. దీనికి తోడు హెచ్ఎస్‌బీసీ వెలువరించిన డేటా సైతం సూచీల పరుగుకు మరో కారణమని పేర్కొంటున్నారు. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 74,253.53 పాయింట్ల వద్ద ఎ÷-లాట్‌గా మొదలైంది. ఆ తర్వాత కొద్దిసేపటికే సెన్సెక్స్ దూసుకెళ్లింది. ఇంట్రాడేలో 75,499.91 పాయింట్లకు పెరిగి.. జీవకాల గరిష్ఠానికి చేరుకున్నది. చివరకు 1,196.98 పాయింట్ల లాభంతో 75,418.04 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం ఆల్‌టైమ్ హైకి చేరుకోవడంతో పాటు రికార్డు స్థాయిలో ముగిసింది. చివరకు 369.85 పాయింట్లు పెరిగి.. 22,967.65 వద్ద స్థిరపడింది. దాదాపు 1577 షేర్లు పురోగమించగా.. 1761 షేర్లు క్షీణించాయి. నిఫ్టీలో అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్, యాక్సిస్ బ్యాంక్, ఎల్‌అండ్‌టీ, ఎంఅండ్‌ఎం, యాక్సిస్ బ్యాంక్, ఐచర్ మోటార్స్ లాభాల్లో ముగిశాయి. సన్ ఫార్మా, పవర్ గ్రిడ్ కార్ప్, హిందాల్కో, కోల్ ఇండియా, ఎన్టీపీసీ, టాటా కన్స్యూమర్ ప్రోడక్ట్స్ నష్టపోయాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.5 శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.3 శాతం పెరిగాయి. మెటల్, ఫార్మా మినహా, ఇతర అన్ని రంగాల సూచీలు ఆటో, బ్యాంక్ క్యాపిటల్ గూడ్స్ 2శాతం చొప్పున పెరిగాయి.

# విశాఖ ఉక్కుపై అమీతుమీకి సిద్ధం కావాలి

- కడప ఉక్కు నిర్లక్ష్యంపై నిలదీయాలి
- కొత్త ప్రభుత్వం ఇందుకు సిద్ధం కావాల్సిందే

**విశాఖపట్టణం,మే23(పీపుల్స్ మోటివేషన్):**

దేశంలో ఎన్నికల ముగింపు వేళ కొత్తగా వచ్చే ప్రభుత్వం విశాఖ ఉక్కుతో పాటు, ఉక్కు పరిశ్రమల ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించాలి. పరిశ్రమల ఏర్పాటుతోనే ఉపాధి, ఉద్యోగాలు దక్కుతాయి. అలాగే విశ్వాఖ ఉక్కును కాపాడుకునే ప్రయత్నాలు కొనసాగించాలి. ఈ విషయంలో కేంద్రంతో అమీతుమీకి కూడా సిద్ధపడాలి. ఇప్పుడున్న పరిస్థితుల్లో దేశంలో పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం ముఖ్యం. అలాగే ఈ విషయంలో కొంత నష్టం లేదా కష్టం కలిగిన యువతకు ఉపాధి లక్ష్యంగా ముందుకు సాగాలి. అంతేగానీ వీటి ఏర్పాటు సాధ్యం కాదనుకుంటే దేశంలో లక్షలాదిగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి దక్కదు. సంకుచిత స్వార్థ రాజకీయ ప్రయోజనాలకు విరుద్ధంగా అభివృద్ధి సాగాలి. అప్పుడే ఉక్కు పరిశ్రమల ఏర్పాటు సాకారం కాగలదు. అలాగే విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపాలి. అక్కడ మరిన్ని ఉద్యోగాల కల్పన చేసి, ఉక్కు గనులను కేటాయించాలి. ఎందరో త్యాగ ఫలితంగా ఏర్పడ్డ ఉక్కు ఫ్యాక్టరీని అమ్మడా దారుణం కాక మరోటికాదు. కడప, బయ్యారం ఉక్కు కర్మాగారాల ఏర్పాటు సాధ్యం కాదని ప్రకటించిన కేంద్రం తీరు నిరుద్యోగులను వంచించేలా ఉంది. అలాగే స్థానికంగా లభ్యమవుతున్న ముడిసరుకుని విదేశాలకు తరలిస్తున్న తీరును అడ్డుకునేలా లేదు. కడప, బయ్యారం ఉక్కు కర్మాగారాల ఏర్పాటు సాధ్యం కాదంటూ సెయిల్ 2014 డిసెంబర్‌లో ఇచ్చిన నివేదికను 2018 జూన్ 13న సుప్రీం కోర్టుకు అఫిడవిట్ దాఖలు చేయడంలోనే కేంద్రప్రభుత్వ దగా స్పష్టమవుతోంది. ఈ అంశంపై ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు, ఆర్ఐఎన్ఎల్, ఎంఎంటిసి, మెకాన్ సంస్థల ప్రతినిధులతో ఒక టాస్క్‌ఫోర్స్‌ను 2016 అక్టోబర్‌లో నియమించారు. అనంతపురం, కడప, కర్నూలు జిల్లాల్లో అపారమైన ఇనుప ఖనిజ నిల్వలున్నాయనీ, అనంతపురం గనుల ఖనిజం నాణ్యత ఎక్కువనీ మెకాన్ సంస్థ నిర్ధారించింది. కడప ఉక్కు కర్మాగారానికి ఆ ఖనిజ నిక్షేపాలను కేటాయిస్తామని రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధతనూ తెలిపింది. వీటన్నిటి ఆధారంగా కడప ఉక్కు కర్మాగార ఏర్పాటు సాధ్యమేనని మెకాన్ సంస్థ సమర్పించిన ప్రాథమిక నివేదికలో పేర్కొంది. అయినా సుప్రీంకు సమర్పించిన అఫిడవిట్‌లో 2017 డిసెంబర్‌నాటి టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం గురించి మాత్రమే పేర్కొనడం వాస్తవాన్ని కప్పిపుచ్చ డానికే అన్నది గమనించాలి. ఇలాంటి విషయాల్లో నాలుగేళ్లుగా కాలయాపన చేసి చివరి సంవత్సరం చేతులెత్తేయడం ద్వారా బృహత్తర లక్ష్యాన్ని దెబ్బతీయడం కాకా మరోటి కాదు. ఇలా చేయడం ద్వారా నిరుద్యోగ యువతకు ఉన్న అవకాశాలను దెబ్బతీయడం తప్ప మరోటి కాదు. సామాన్య ప్రజలనేగాక న్యాయ వ్యవస్థనూ మోడీ సర్కారు పక్కదారి పట్టించందనే అనుకోవాలి. కడప ఉక్కు విషయంలో మోసాన్ని రాష్ట్ర ప్రజలు ముక్త కంఠంతో నిరసించగానే కేంద ప్రభుత్వం కొత్త నాటకానికి తెర లేపడమే. కడప ఉక్కుపట్ల కేంద్రం ఎంత ప్రతికూలంగా వుందో స్పష్టమవుతోంది. రైల్వే జోన్ ఏర్పాటుపైనా ఎన్‌డిఎ ప్రభుత్వం దోబూచులాడుతూనేవుంది. గిరిజన విశ్వవిద్యాలయ స్థాపనకు చేపట్టవలసిన చట్ట సవరణను ఉద్దేశపూర్వకంగానే జాప్యం చేసింది. వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక నిధులు మూడేళ్లు మాత్రమే ఇచ్చి, తర్వాత నిలిపివేసింది. పోర్టు ఏర్పాటుకూ తిలోదకాలిచ్చింది. ఇలా అనేక అంశాల్లో తెలుగు ప్రజలపట్ల మోడీ సర్కారు ద్వేషపూరితంగా వ్యవహరించి, విభ.న హామీలను తుంగలో తొక్కింది.

# మహిళా పారిశుద్ధ్య కార్మికురాలిపై అత్యాచారం

**వీడియో తీసి పైశాచికానందం**
**సోషల్ మీడియాలో ప్రత్యక్షం**
**కామాంధుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**హైదరాబాద్,మే23(పీపుల్స్ మోటివేషన్):**

కామంతో కళ్ళు మూసుకుపోయిన ఓ అధికారి బరితెగించాడు.. ఒళ్ళు మరిచి లైంగిక దాడికి పాల్పడ్డాడు. పైగా వీడియో రికార్డు చేసి, వేధింపులకు పాల్పడ్డాడు. ఈ అమానుష ఘటన బల్దియా పరిధిలోని గాజులరామారంలో వెలుగు చూసింది. సర్కిల్‌లో మున్సిపల్ శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కిషన్.. తన కింద పని చేసే ఓ పారిశుధ్య కార్మికురాలిపై కన్నేశాడు. తాను చెప్పినట్లు వినాలని ఆమెను బెదిరించాడు. అంతేకాదు విధి నిర్వహణలో ఇబ్బందులు పెట్టాడు. అధికారి వేధింపులు భరించలేక నరకయాతన అనుభవిస్తున్న కార్మికురాలు అతని చెరలో పడక తప్పలేదు. రోజు పనికి వచ్చిన ఆమెను ఓ గదిలోకి తీసుకెళ్లి లైంగికంగా వేధించాడు. అంతటితో ఆగకుండా ఈ తతంగమంతా తన ఫోన్‌లో రికార్డు చేసి.. అవి మళ్లీ మళ్లీ చూస్తూ నేత్రానందం పొందాడు. ఈ క్రమంలో కిషన్ లైంగిక వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. తోటి కార్మికుల ఫోన్‌లో కూడా వీడియోలు ప్రత్యక్షమయ్యాయి. అవన్నీ చూసిన కార్మికులు ఏంటని ప్రశ్నించారు. దీంతో ఎవరికీ చెప్పొద్దంటూ ఒక్కొక్క కార్మికుడికి 10వేల చొప్పున దాదాపు 14 మందికి డబ్బులు ఇచ్చి కామాంధుడు కిషన్ వారి నోరు మూయించాడు. కూకట్‌పల్లి మహిళ ఐఏఎస్ అధికారిణి జోనల్ కమిషనర్ ఉన్న చోట ఈ దారుణం వెలుగు చూసింది. ఆమె పరిధిలో పని చేస్తున్న ఓ మహిళా పారిశుధ్య కార్మికురాలిపై ఇంత దారుణం జరుగుతున్న ఎలాంటి చర్యలు తీసుకోకపోవటం విడ్డురంగా ఉందని మహాళా కార్మికులు అంటున్నారు.

# బాండ్ పేపర్లు రాసిచ్చి..ఇంత దగానా

- వడ్లకు బోనస్ అడిగితే మొరుగుతున్నారంటారా
- జగిత్యాల జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల పరిశీలన
- రైతులు హైదరాబాద్‌కు వచ్చి ధర్నా చేస్తారని హెచ్చరిక
- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే హరీష్ రావు



**జగిత్యాల,మే23(పీపుల్స్ మోటివేషన్):**

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడుతున్నారని సిద్దిపేట భారాస ఎమ్మెల్యే మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ధాన్యం విక్రయం కోసం నెలరోజులుగా పడిగాపులు కాస్తున్నారని తెలిపారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో పర్యటించిన ఆయన.. పూడురులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. గత ప్రభుత్వం 67 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసింది. ప్రస్తుతం 37 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కొన్నారు. రైతులంతా హైదరాబాద్‌కు వచ్చి ఉద్యమం చేస్తామంటున్నారని పేర్కొన్నారు. వడ్లకు బోనస్ ఏమైందని అడిగితే.. వ్యవసాయ మంత్రి కొందరు మొరుగుతున్నారంటూ రైతులను కుక్కలతో పోలుస్తున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు బాండ్ పేపర్‌పై రాసిచ్చి.. వడ్లకు బోనస్ ఇస్తామని ఇవాళ సన్నాలకు మాత్రమే ఇస్తామని ఇవాళ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని అన్నారు. ఆరోజు మీరు రాసిచ్చిన బాండ్ పేపర్‌పై సంతకాలు పెట్టారు కదా? మీరు సంతకాలు పెట్టి.. నమ్మబలికి బాండ్ పేపర్లు ఇచ్చి.. చేతుల్లో పట్టుకొని ఇవాళ వడ్లకు బోనస్ ఏమందంటే చేతులెత్తేస్తున్నారు' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ జగిత్యాల జిల్లాలో రైతులతో, వ్యవసాయశాఖ అధికారులతో మాట్లాడితే జిల్లా పరిధిలో 2.97లక్షల ఎకరాల్లో యాసంగిలో వడ్ల పండితే.. 2.80లక్షల ఎకరాల్లో దొడ్డు వడ్లే ఉన్నయ్. మిగితా 17వేల ఎకరాల్లో సన్నాలు సాగు చేశారు. అవి కూడా ఇంటిమందం సన్నాలు తిండిగింజల కోసం సాగు చేశారు. దానికి మీరు బోనస్ ఇచ్చేది ఏందీ? లక్ష్మారెడ్డి అనే రైతుతో మాట్లాడితే మా జగిత్యాలలో జైశ్రీరామ్ అనే సన్నవడ్లకు బయట రూ.2800-రూ.3వేలు కొనుగోలు చేస్తున్నరు. గవర్నమెంట్ ఇచ్చేది ఏందీ? ప్రైవేటులోనే కొనుగోలు చేస్తున్నారు. అందువల్ల రూ.500 కోసం ప్రభుత్వానికి అమ్మనే అమ్మరు. ఇదంతా మోసం ఉన్నది అని రైతు లక్ష్మారెడ్డి చెబుతూ వాపోతున్నరు. వాస్తవానికి దొడ్డు రకమైతే 25-30 క్వింటాళ్లు పండుతయ్. సన్న రకాలైతే 10-15 క్వింటాళ్లు పండుతయ్. దాదాపు పది క్వింటాళ్ల వరకు దిగుబడి తక్కువ. రోగాలు, పెట్టుబడి, నెలరోజుల కాలం ఎక్కువ. మన ప్రాంతంలో రైతులు పండించేది రూపాయికి 90 పైసలు దొడ్డు రకమే ఎక్కువ. మరి సన్నాలకు బోనస్ ఇస్తామంటే.. రైతులను మోసం చేయడం, దగా చేయడం.. రైతులను గుండెలపై తన్నడం తప్ప ఇంకోటి లేదు' అన్నారు. ఈ రైతులే చెబుతున్నరు ఈ కాంగ్రెస్ గవర్నమెంట్ మమ్మల్ని మోసం చేస్తున్నది. అంటే ఇవాళ రైతులను అవమానపరుస్తున్నారని అంటూ నిలదీశారు. రైతులందరూ ముక్తకంఠంతో చెబుతున్నరు. మేమందరం హైదరాబాద్‌కు వస్తాం. పోరాటానికి సిద్ధంగా ఉన్నాం. రూ.500 బోనస్ ఇవ్వాల్సిందేనని చెబుతున్నరు. దీనిపై స్పందించాలని అన్నారు. మొన్న లోక్‌సభ ఎన్నికల సమయంలో డబ్బాలో ఓటుపడేదాక ఏమీ మాట్లాడలేదు. ఇప్పుడు సన్నాలకే బోనస్ ఇస్తామని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. రైతులను మోసం చేస్తున్నరు. మంత్రులు మేల్కొనాలి. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఇదిలావుంటే వనపర్తిలో భారాస నేత శ్రీధర్ హత్య ఘటనను హరీశ్‌రావు ఈ సందర్భంగా ఖండించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 5 నెలల్లోనే దాడులు పెరిగాయని ఆరోపించారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోనే ఇద్దరు భారాస నేతలు హత్యకు గురయ్యారని మండి పడ్డారు. ప్రశ్నించే గొంతుకలను కాంగ్రెస్ ప్రభుత్వం భయపెట్టలేదని స్పష్టం చేశారు. భారాస శ్రేణులు ధైర్యం కోల్పోవద్దని, పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.



# మాచర్ల ఘటనలో.. అధికారుల సస్పెన్షన్

- సకాలంలో సమాచారం ఇవ్వనందుకు ఇసి చర్యలు
- పిన్నెల్లి అరెస్ట్‌కు రంగంలోకి 8 పోలీస్ బృందాలు
- త్వరలోనే అరెస్ట్ చేస్తామని వెల్లడించిన ముకేశ్ కుమార్ మీనా
- టిడిపి నేతల పరామార్శలు సరికాదని వెల్లడి
- ఈనెల 25 నుంచి స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలిస్తానన్న మీనా

**అమరావతి,మే23(పీపుల్స్ మోటివేషన్):**

మాచర్ల నియోజకవర్గం పరిధిలోని పాల్వాయిగేటు పోలింగ్ కేంద్రంలో ఈవీఎం ధ్వంసం చేసిన ఘటనలో సరైన సమాచారం ఇవ్వనందుకు విధుల్లో ఉన్న పీవో, ఏపీవోలను సస్పెండ్ చేయాలని ఆదేశాలిచ్చినట్టు సీఈవో ముకేశ్ కుమార్ మీనా తెలిపారు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని అరెస్టు చేసేందుకు ఎస్పీ, డీఎస్పీలతో 8 పోలీసు బృందాలు పని చేస్తున్నాయన్నారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్టు విషయంలో ఈసీ సీరియస్‌గా ఉందని, త్వరలోనే అరెస్టు చేసి తీరుతామని స్పష్టం చేశారు. మాచర్ల నియోజకవర్గంలో గాయపడిన కార్యకర్తల్ని పరామర్శించేందుకు తెదేపా నేతలు వెళ్లటం ఇప్పుడు మంచిది కాదని, ఇప్పుడిప్పుడే పరిస్థితులు అదుపులోకి వస్తున్నాయన్నారు. పరామర్శలకు ఈ సమయంలో వెళ్లొద్దని రాజకీయ నేతలకు విజ్ఞప్తి చేశారు. బయటి నుంచి నేతలెవరూ పరామర్శకు వెళ్లకూడదు, ఎవరినీ ఆ గ్రామాలకు వెళ్లనీయొద్దని సూచనలు జారీ చేశాం. పాల్వాయిగేట్ పోలింగ్ కేంద్రంలో పిన్నెల్లి ఈవీఎంను ధ్వంసం చేసిన దృశ్యాలు ఈసీ నుంచి బయటకు వెళ్లలేదు. దర్యాప్తు సమయంలో ఎక్కడో.. ఎవరి చేతి నుంచో బయటకు వెళ్లాయి. ఈనెల 25 నుంచి స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించేందుకు రాష్ట్రంలో పర్యటిస్తానని ఎంకే మీనా తెలిపారు. జూన్ 4న ఓట్ల లెక్కింపునకు పటిష్ట మైన ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారులకు సీఈవో ఎంకే మీనా ఆదేశాలు జారీ చేశారు. ఫలితాలను కచ్చితత్వంతో త్వరితగతిన ప్రకటించేలా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. కౌంటింగ్ ఏర్పాట్లపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో గురువారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఓట్ల లెక్కింపులో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా చూడాలన్నారు. ఎన్ని టేబుళ్లు, ఎన్ని రౌండ్ల లెక్కింపు అనే విషయాలను తెలియజేయాలని సూచించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక మీడియా సెంటర్లు ఏర్పాటు చేయాలి. కౌంటింగ్ సంబంధిత వివరాలను అభ్యర్థులు, ఏజెంట్లకు ముందుగానే తెలియజేయాలి. స్ట్రాంగ్ రూమ్‌ల నుంచి ఈవీఎంల తరలింపు మార్గాలు, అభ్యర్థులు, ఏజెంట్లు వెళ్లేందుకు వేర్వేరు మార్గాలు ఏర్పాటు చేయాలి. బారికేడ్లు, సూచికలను కూడా ఏర్పాటు చేయాలి. అసెంబ్లీ, పార్లమెంట్‌కు వేర్వేరుగా పోలింగ్ కేంద్రాల సంఖ్యను బట్టి ఓట్ల లెక్కింపు టేబుళ్లను ఏర్పాటు చేయాలి. పోస్టల్ బ్యాలెట్ల లెక్కించాకే, ఈవీఎంల లెక్కింపు మొదలు కావాలి. ఈసీ నిర్వహించే ఎన్‌కోర్ వెబ్ అప్లికేషన్‌లో ఫలితాలను వెంటనే అప్‌లోడ్ చేయాలి. అనధికార వ్యక్తులు, గుర్తింపు కార్డులు లేని వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లో కౌంటింగ్ కేంద్రాలకు అనుమతించొద్దు. లెక్కింపు పూర్తయ్యే వరకు స్ట్రాంగ్‌రూమ్‌ల వద్ద మూడంచెల భద్రత కొనసాగుతుందని మీనా స్పష్టం చేశారు. మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి.. పోలింగ్ బుత్‌లో ఈవీఎం ధ్వంసం చేసిన వీడియో.. ప్రస్తుతం అటు మీడియాలో ఇటు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ ఘటనపై విచారణ జరిపి నివేదిక అందజేయాలని ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. మే 13న పోలింగ్ జరిగింది. ఆ తర్వాత దాదాపు వారం రోజులకు ఈ పిన్నెల్లి ఈవీఎం ధ్వంసం చేసిన వీడియో ఎలా బయటకు వచ్చిందనే అంశంపై సదరు వర్గాల్లో ఓ చర్చ సైతం నడుస్తుంది. రాష్ట్రంలో పోలింగ్ అనంతరం పల్నాడు, తిరుపతి, అనంతపురం జిల్లాల్లో ఘర్షణలు చెలరేగాయి. వీటిపై కేంద్ర ఎన్నికల సంఘం సీరియస్ అయింది. ఆ క్రమంలో సీఎస్, డీజీపీలను ఢిల్లీ వచ్చి వివరణ ఇవ్వాలంటూ ఈసీ ఆదేశించింది.ఆ క్రమంలో వారు ఢిల్లీ వెళ్లడం.. ఈ ఘర్షణలపై ఈసీకి వారు నివేదిక అందించడం చక చకా జరిగిపోయాయి. ఈ ఘర్షణలపై సిట్ ఏర్పాటు చేసి.. నివేదిక అందజేయాలంటూ సీఎస్‌ను ఈసీ ఈ సందర్భంగా ఆదేశించింది. దీంతో పోలింగ్ అనంతరం చోటు చేసుకున్న ఘర్షణలపై సిట్ విచారణ చేపట్టింది. అందులోభాగంగా ఈవీఎంల ధ్వంసం అంశం వెలుగులోకి వచ్చిందని తెలుస్తుంది. దాంతో పోలింగ్ బుత్‌ల్లో ఏర్పాటు చేసిన వీడియోలను సిట్ అధికారులు పరిశీలిస్తున్న క్రమంలో.. మాచర్ల అసెంబ్లీ నియోజకవర్గంలోని పాల్వాయి? గేట్ పోలింగ్ కేంద్రంలో పిన్నెల్లి ఈవీఎం ధ్వంసం చేసిన అంశం వెలుగులోకి వచ్చిందని ఓ చర్చ సైతం నడుస్తుంది. అయితే పిన్నెల్లి అధికార పార్టీ ఎమ్మెల్యే కావడంతో ఈ ఘటన జరిగినా.. ఉన్నతాధికారులు సైతం సైలెంట్ అయిపోయారనే ఓ వాదన సైతం వినిపిస్తుంది. ఈ మూడు జిల్లాల్లో ఘర్షణలపై సిట్ దర్యాప్తు చేసే వరకు పాల్వాయి గేట్ పోలింగ్ కేంద్రం సాక్షిగా పిన్నెల్లి అరాచకం వెలుగులోకి రాలేదనే ప్రచారం సాగుతుంది.అయితే సిట్ దర్యాప్తు చేయడం వల్ల మాచర్ల అసెంబ్లీ నియోజకవర్గంలో పిన్నెల్లి అంశం బహిర్గతమైందని.. ఇలాంటి ఘటనలు రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల చోటు చేసుకొనే అవకాశాలున్నాయని రాజకీయ వర్గాల్లో సందేహం సైతం వ్యక్తమవుతుంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని వివిధ పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను కూడా పరిశీలిస్తే... మరిన్ని అధికార వైసీపీ నేతల అరాచకాలు వెలుగులోకి వస్తాయనే వాదన రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తుంది.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
శుక్రవారం । మే । 24 । 2024


# ఉత్కంఠ భరితంగా డోన్ ఫలితాలు..!

**అయోమయంలో రాజకీయ విశ్లేషకులు**

**డోన్, మే 23 (పీపుల్స్ మోటివేషన్):-**

డోన్ నియోజకవర్గంలోని ఓటర్ల నాడి ఎలా ఉందో ఏ ఒక్కరికి అంతు పట్టని విధంగా ఉందని పలువురు మేధావులు పేర్కొంటున్నారు. ప్రస్తుత ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల భవితవ్యం కౌంటింగ్ బాక్సులు విప్పేంతవరకు ఎవరు విజేత అనే విషయం తెలియడం కష్టమే. డోన్ నియోజకవర్గ శాసనస సభ్యులుగా ఎవరు విజేత గా నిలు స్తారో అన్న మీ మాంసలో నియోజకవర్గ ప్రజలు, రాజకీయవిశ్లేషకులు ఎదురుచూస్తున్నారు ఎన్నికల ప్రక్రియ ముగిసినప్పటి నుంచి రాజకీయాలలో చాలా వరకు డోన్ అసెంబ్లీ నియోజక వర్గం నుంచి గెలిచే అభ్యర్థి ఎవరై ఉంటా రని మీమాంసలో ప్రజలు రాజకీయ విశ్లేషకులు అంచనాలతో మునిగి తేలు తున్న విషయం అందరికీ తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ విశ్లేషకులు పోత్తులతో బిజేపి, టీడీపి, జనసేన పార్టీల ఉమ్మడి కూటమి అభ్యర్థివిజేత గా నిలుస్తారని ఆశా భావం వ్యక్తం చేస్తున్నారు. వైసిపి అధికారంలోకి వచ్చే అవకాశం ఉంటుందని ఆపార్టీ ముఖ్య నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నా రు. ఈ విషయం ప్యాపిలి, డోన్, బేతంచెర్ల మండలాల్లోని టిఫెన్ సెంటర్ల దగ్గర, హెూటళ్ళు టీస్టాల్, కిరాణా షాపులు, బస్టాండ్ సెంటర్ల దగ్గర నుండి ఎక్కడ ఇద్దరికీ మించి ఉంటే చాలు ప్రతి చోట ఎన్నికల్లో ఎవరు విజేత,ఎవరు ఎంత మెజార్టీ తో గెలిచే అవకాశం వుంది అంటూ చర్చించుకోవడం కనిపిస్తుంది. అధికార వైసీపీ మరో సారి అధికారంలోకి రావాలని లక్ష్యంతో బరిలోకి దిగడం అత్య ధిక మెజారిటీతో గెలుస్తామన్న దీమలో ఉన్న విషయం తెలిసిందే. ప్రతిపక్ష పార్టీలు టిడిపి, బిజెపి, జనసేన కలసి ఉమ్మడి అభ్యర్థిని డోన్ బరిలో నిలిపిన విషయం విదితమే. రాష్ట్ర వ్యాప్తంగా అధికార వైసీపీ పార్టీ పట్ల ఉద్యోగ వర్గా లు, రైతులు, వ్యవసాయదారులు, నిరుద్యోగులు, వివిధ శిక్షణ కలిగిన రం గాలలో నైపుణ్యత సాధించుకున్న యువత ఉద్యోగాలు సాధించేందుకు ఎంతో మంది గత ఐదేండ్లుగా ఎదురు చూస్తున్న యువతలో గూడుకట్టు కున్న ఆవేదనతో ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఉన్న యువత ఎక్కువ గా ప్రతికూలతకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని అధికార పార్టీ నేతలే చెపుతున్నారు. డోన్ నియోజక వర్గంలో అధిష్టానం పై వ్యతిరేక విధానాలను అమలు చేయడం జరిగిందని. ప్యాపిలి , బేతంచెర్ల, డోన్ టౌన్ ప్రధాన పట్టణ ప్రాంత ప్రజలు ఏ వైపు మొగ్గు చూపు తున్నారో వారికే ఎమ్మెల్యే గా విజయం సాధించ డం ఖాయమని పలువురు నాయకులు, కార్యకర్తలు అభిమానులు ప్రజలు పేర్కొంటున్నారు.ఇంకా పది రోజులు ఉంది అప్పటి వరకు వేచిచుడాలి బుగ్గన హ్యాట్రిక్ కొడతాడా లేదా అంటున్న విశ్లేశకులు కోట్ల వచ్చిన తరువాత డోన్ రాజకీయాలు తారుమారు అయ్యాయని అనుకుంటున్నారు.

# ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్





**దేవనకొండ, మే 23 (పీపుల్స్ మోటివేషన్):-**

దేవనకొండ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కరిడికొండ గ్రామంలో జరుగుతున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రవీణ్ ఆకస్మికం గా తనిఖీ చేశారు అనంతరం మాట్లాడుతూ మహిళలు గర్భం దాల్చిన సమయం నుండి వారి ఆరోగ్యం పట్ల నిరంతరం పర్యవేక్షణంగా ఉండాలని తెలిపారు రక్తపోటు షుగర్ రక్తహీనత లాంటి సమస్యల పైన హై రిస్క్ గర్భిని విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు ప్రసవ ప్రణాళిక పక్కాగా నిర్వహించాలని తెలిపారు హై రిస్క్ ప్రెగ్నెన్సీ అంటే తల్లి కడుపులో ఆరోగ్యంగా పెరగవలసిన బిడ్డ కొన్నిసార్లు ఆ విధంగా పెరగకపోవచ్చే హైరిస్ ప్రెగ్నెన్సీగా పరగనిస్తారు గర్భం దాల్చాక ముందుగా గాని తరువాత గాని తల్లి అనారోగ్య సమస్యలతో ఉంటే గర్భని బరువు 90 కేజీలు దాటితే గర్భిణీలకు రక్తహీనత అధిక రక్తపోటు మధుమేహం ఉంటే గర్భని కవలలు ఉన్న ఒకరు కు మించి శిశువులు పెరుగుతున్న కుటుంబ చరిత్ర అనగా జన్యు లోపాలు పుట్టిన తర్వాత బిడ్డ చనిపోవడం ప్రసవం కంటే ముందు బిడ్డ పుట్టడము చనిపోవడం వంటి చరిత్ర ఉంటే మాత్రం హై రిస్క్ ప్రెగ్నెన్సీగా పరిగణించాలని ముందు జాగ్రత్తలు తీసుకోవాలని పోషక ఆహార లోపం వల్ల పుట్టబోయే శిశువుల్లో అంగవైకల్యం మానసిక ఎదుగుదల సరిగా లేకపోవడం జరుగుతుంది గర్భిణీకి కాళ్లు చేతులు వాపు తీవ్రమైన కడుపు నొప్పి వాంతులు ఎర్రబట్టం కావడం పారిపోవడం చూపు మందగించడం ఈ సమస్యలు ఉంటే ఆసుపత్రికి తీసుకువెళ్లాలని వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఆర్ విజయభాస్కర్ రంగస్వామి బి శ్రీధర్ హనుమంతమ్మ మరియు ఆరోగ్య కార్యకర్తలు ఆశా వర్కర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చినుకు పడితే గ్రామం కంపు

**మిడుతూరు, మే 23 (పీపుల్స్ మోటివేషన్):-**

మిడుతూరు మండలంలోని వీపనగండ్ల గ్రామంలో ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా కాలనీలో పారిశు ధ్యం లోపించి దుర్వాసన వెదజల్లుతుందని స్థానికులు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో వర్షం నీరు నిలిచిపోయి మురికి నీరుగా తయారవుతుందని దీనివల్ల ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఉందని అన్నారు. వెంటనే గ్రామ పంచాయితీ అధికారులు పారిశుధ్య సమస్యలపై దృష్టి పెట్టి ఈ సమస్యను పరిష్కరించాలని వారు కోరారు.





# షిరిడి సాయిబాబా దేవాలయంలో పౌర్ణమి వేడుకలు

**- సాయిబాబాకు ప్రత్యేక పూజలు**


**శిరివెళ్ల, మే 23 (పీపుల్స్ మోటివేషన్):-**

సిరివెళ్ల మిట్ట సమీపంలోని కాశిరెడ్డి నాయన ఆశ్రమం పక్కనే ఉన్న షిరిడి సాయిబాబా దేవాలయంలో గురువారం పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలను అందించారు. సిరివెళ్ల మండల రాయల్ కాప్స్ అధ్యక్షుడు బండి రామచంద్రుడు, పూజారులు సామి రెడ్డి భక్తులు తదితరులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయి బాబా పౌర్ణమి వేడుకలను ఘనంగా చేపట్టడం జరిగిందన్నారు. భక్తులందరూ పాల్గొని స్వామి వారిని దర్శించుకోవడం జరిగిందన్నారు. ప్రతియేటా స్వామి వారి పౌర్ణమి వేడుకలను ఘనంగా చేపడుతున్నట్లు చెప్పారు.



# బీసీ గురుకులకి ఎన్నికైన వాసు స్కూల్ విద్యార్థులు

**బేతంచర్ల, మే 23 (పీపుల్స్ మోటివేషన్):-**




బేతంచెర్ల మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో గల శ్రీ వాసు విద్యానికేతన్ పాఠశాలలో చదువుతున్న 4వ తరగతి విద్యార్థులు బేతంచెర్ల కు జి సుదర్శన్, జి మద్దిలేటి స్వామి. బి పవన్ రాజ్, డోన్ బి. వర్షిత, బనగానపల్లె జి మధు చరణ్,లు ఎన్నికయ్యారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ప్రభుత్వ గురుకుల పాఠశాలలకు ఎన్నిక అవడంతో విద్యార్థులను తల్లిదండ్రులు,పాఠశాల ఉపాధ్యాయులు వారిని అభినం దించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు హు సే నయ్య మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి మా పాఠశాల విద్యార్థులు గురుకుల పాఠశాల, నవోదయ కు ఎన్ని కై ఉన్నత విద్యను అభ్యసించి డాక్టర్లు,ఇంజనీర్లు,ప్రభుత్వ ఉద్యోగాలు కూడా సాధించి సమాజానికి సేవ చేస్తున్నందుకు వారందరిని అభినందిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

# రైతులకు కొత్త పంట రుణాలు: లిబారేషన్ పార్టీ




**దేవనకొండ, మే 23 (పీపుల్స్ మోటివేషన్) :**

దేవనకొండ మండలంలోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులో సిపిఐ ఎం.ఎల్ లీబారేషన్ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి మునిస్వామి ఆధ్వర్యంలో గురువారం ధర్నా కార్యక్రమం చేపట్టారు మునిస్వామి మాట్లాడుతూ రైతులు, వ్యాపారస్తులు మరియు చిన్న చిన్న వ్యాపారస్తులు వడ్డీదార వ్యక్తులను బయట వ్యక్తులను ఆశ్రయించి వారి దగ్గర అప్పు తీసుకొని తీసుకున్న అప్పుకు అధిక వడ్డీ చెల్లించలేక ప్రజలు రైతులు వ్యాపారస్తులు నష్టపోతున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు బ్యాంకు అధికారులు రైతులకు వ్యాపారస్తులకు కొత్త పంట రుణాలు ఇచ్చి ఆదుకోవాలని వినతి పత్రం ఇచ్చి బ్యాంక్ అధికారులకు రైతు సమస్యల గురించి వివరించడం జరిగింది.

# ప్రభుత్వం నిబంధనలు తుంగలో తొక్కిన ఎస్ ఆర్ కళాశాల గుర్తింపును రద్దు చేయాలి: ఏఐఎస్ఎఫ్




**కర్నూలు, మే 23 (పీపుల్స్ మోటివేషన్):-**

కర్నూల్‌లోని తాండ్రపాడు వద్ద ఉన్న ఎస్ ఆర్ కళాశాల గుర్తింపును రద్దు చేయాలని అఖిల భారత యువజన సమైక్య జిల్లా అధ్యక్షుడు డి సోమన్న గురువారం డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ.. ఎస్సార్ కళాశాల యాజమాన్యం గాంధీనగర్ లోపల ఉన్నటువంటి పని పూర్తికాని బిల్డింగ్ లో ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా అక్రమంగా అడ్మిషన్లు క్లాసులు నిర్వహించుకుంటూ ఉన్న ఇంటర్మీడియట్ ఆర్ ఐ ఓ ఏమాత్రం పట్టనట్లు రూమ్ కి మాత్రమే పరిమితమయ్యారని విద్యార్థుల భవిష్యత్తును ఏమాత్రం పట్టించుకోవడంలేదని అటువంటి ఆర్ ఐ ఓ ని అలాగే అక్రమంగా ఇప్పటికే హాస్టల్స్ ను కూడా నడుపుతున్నటువంటి ఎస్ఆర్ కళాశాల మీద క్రిమినల్ కేసులు బనాయించాలని ఆయన కోరారు. జిల్లా శాఖ అధికారులు ఎస్సార్ కళాశాల మీద చర్యలు తీసుకోకపోతే ఆర్ ఐ ఓ ఆఫీస్ ను ముట్టడించి విద్యార్థులను తామే రేపటి నుంచి బయటకి పంపించి వేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కోశాధికారి సి .అశోక్, నవనీత్, మెహబూబ్ భాష, సూరి, శ్రీను, నరేంద్ర, షఫీ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

## ఆర్బికే నందు వేరుశనగ విత్తనాలు పంపిణీ చేసిన వ్యవసాయ అధికారి సురేష్ బాబు



**దేవనకొండ, మే 23 (పీపుల్స్ మోటివేషన్):-**

దేవనకొండ మండలంలోని ఆర్ బి కే నందు పత్తికొండ ఏ డి ఏ వేరుశనగ విత్తనాలు రైతులకు పంపిణీ చేయడం జరిగింది. అలాగే ఏ డి ఏ మాట్లాడుతూ.. మండలానికి 20080 క్వింటాల వేరుశనగ విత్తనాలు మంజూరు అయ్యాయని తెలిపారు. అలాగే ఖరీఫ్ సీజన్ మొదలైనందున రైతు సోదరులు పత్తి విత్తనాలు తీసుకున్న తర్వాత కచ్చితంగా బిల్లు దగ్గర పెట్టుకోవలెనని ఎవరైనా డీలర్లు బిల్లు ఇయ్యని యెడల వ్యవసాయ అధికారికి కంప్లైంట్ చేయవలెను. అలాగే రైతు సోదరులు లూజు విత్తనాలు ఎటువంటి పరిస్థితుల్లో వాడకూడదని వేరుశెనగ కేజీ 57 రూపాయలు చొప్పున ఆర్బికేలు అందుబాటులో ఉన్నాయి. అందరూ రిజిస్ట్రేషన్ చేసుకుని వేరుశనగ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. విత్తనాలను అమ్మిన యెడల వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. మండలంలోని వ్యవసాయ అధికారి సురేష్ బాబు ఏఈఓ జైరామ్ రంగన్న యోగి ఆర్ బి కే సిబ్బంది మల్లికార్జున ఆచారి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఛత్తీస్‌ఘడ్ ఎన్‌కౌంటర్‌లో భారీ ఎన్‌కౌంటర్

**ఏడుకు చేరిన మృతుల సంఖ్య**

**భారీగా ఆయుధాలు స్వాధీనం**

**హైదరాబాద్,మే23(పీపుల్స్ మోటివేషన్):**

ఛత్తీస్‌గఢ్ అడవులు మరోసారి కాల్పులతో దద్దరిల్లాయి. మావోయిస్టులు, భద్రతా బలగాలకు మధ్య భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. బీజాపూర్ జిల్లా, నారాయణపూర్ జిల్లా సరిహద్దు ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు నక్సలైట్లు మరణించారు. భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఇంద్రావతి ఏరియా కమిటీ, నారాయణపూర్, దంతెవాడ, బస్తర్ జిల్లాలకు చెందిన డీఆర్జీ, బస్తర్ ౹÷టైర్స్‌తో పాటు ఎస్టీఎఫ్ బృందాలపై కాల్పులు జరగడంతో ఎన్‌కౌంటర్ మొదలైంది. ఇప్పటికే ఏడుగురు నక్సల్స్ మరణించగా, 12 మంది నక్సలైట్లు గాయపడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల సంఖ్య మరింత పెరిగే ఛాన్స్ ఉంది. నారాయణపూర్ బీజాపూర్ జిల్లా సరిహద్దుల్లో ఎ÷-లాటూన్ నంబర్ 16, ఇంద్రావతి ఏరియా కమిటీకి చెందిన నక్సలైట్లు సంచరిస్తున్నారనే సమాచారంతో భద్రతా బలగాలు సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించాయి. ఈ సమయంలోనే ఇరు వర్గాల మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు 100కు పైగా నక్సలైట్లు ఎన్‌కౌంటర్లలో మరణించారు. రెండు వారాల క్రితం బీజాపూర్ పిడియా గ్రామ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు మరణించారు. అంతకుముందు ఏప్రిల్ 16న కాంకేర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏకంగా 29 మంది నక్సలైట్లు మరణించారు.

## ఈ ఎన్నికల్లో బిజెపికి భంగపాటు తప్పదు

**విపక్షాలు ఇప్పటికే 300 సీట్లను దాటాయి**

**ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ స్పష్టీకరణ**

**పాట్నా,మే23(పీపుల్స్ మోటివేషన్):**

రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోదీ సారధ్యంలోని బీజేపీకి భంగపాటు తప్పదని బిహార్ మాజీ డిప్యూటీ సీఎం, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ స్పష్టం చేశారు. విపక్ష ఇండియా కూటమికి ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని అన్నారు. రోజురోజుకూ తమ కూటమికి ప్రజాదరణ పెరుగుతున్నదని చెప్పారు.అన్ని కులాలు, మతాలు, వర్గాల నుంచి విపక్ష కూటమికి సానుకూల స్పందన లభిస్తోందని తెలిపారు. ప్రజల ప్రేమాభిమానాలు, వారి ఆశీస్సులతో విపక్షాలు ఇప్పటికే 300 సీట్లను దాటామని ఈసారి ప్రధాని నరేంద్ర మోదీకి బిహార్ ప్రజలు దీటైన సమాధానం ఇస్తారని చెప్పారు. ఇక ప్రధాని నరేంద్ర మోదీ నయ వంచనతో బిహార్‌ను నట్టేట ముంచారని అంతకుముందు పాటలీపుత్ర లోక్‌సభ నియోజకవర్గ ఆర్జేడీ అభ్యర్థి మిసా భారతి ఆరోపించారు. ప్రధాని మోదీ పాటలీపుత్ర రావడం స్వాగతిస్తున్నామని, ఆయన రాకతో ఆ పార్టీకి రావాల్సిన మరో 5,000 నుంచి 10,000 ఓట్లు రాకుండా పోతాయని అన్నారు. బిహార్‌కు ప్రత్యేక రాష్ట్ర హోదా, పృత్యేక ప్యాకేజ్ ప్రకటిస్తామని కాషాయ పాలకులు ఊదరగొట్టి ఉసూరుమనిపించారని చెప్పారు. బిహార్‌లో యువతకు ఉపాధి పేరిట పలు కర్మాగారాలు ప్రారంభిస్తామని గొప్పలు చెప్పారని గుర్తుచేశారు. తేజస్వి యాదవ్ యువతకు పెద్దసంఖ్యలో ఉపాధి అవకాశాలు అందుబాటులోకి తీసుకువచ్చారని అన్నారు. 17 ఏండ్లుగా సాధ్యం కాని పనులను తేజస్వి యాదవ్ 17 నెలల్లో సాధించారని చెప్పారు.

# భారత్‌ను విభజించి రెండు ముస్లిం దేశాలు చేసిన కాంగ్రెస్

- **ముస్లిం ఓటు బ్యాంక్ కోసం ఇండియా కూటమి తహతహ**
- **దళితులు, గిరిజనలు రిజర్వేషన్లు యధాతథం**
- **నా ప్రాణం ఉన్నంత వరకు వాటిని ఎవరూ లాగేసుకోలేరు**
- **హర్యానా ప్రచారంలో ప్రధాని మోడీ ఉద్వేగ ప్రసంగం**

**చండీఘడ్,మే23(పీపుల్స్ మోటివేషన్) :**

భారత్‌ను విభజించి రెండు ముస్లిం దేశాలు చేసిన కాంగ్రెస్ పార్టీ అంటూ ప్రధాని మోడీ ఘాటు విమర్శలు చేశారు. ముస్లిం ఓటు బ్యాంక్ కోసం ఇండియా కూటమి తహతహ లాడుతోందన్నారు. అయితే దళితులు, గిరిజనలు రిజర్వేషన్లు యధాతథంగా ఉంటాయని, తన ప్రాణం ఉన్నంత వరకు వాటిని ఎవరూ లాగేసుకోలేరని అన్నారు. హర్యానా ప్రచారంలో ప్రధాని మోడీ ఉద్వేగ ప్రసంగం చేశారు. తాను జీవించి ఉన్నంత వరకు దళితులు, గిరిజనుల రిజర్వేషన్లను ఎవరూ లాక్కోలేరని ప్రధాని మోడీ అన్నారు. రాజ్యాంగం కల్పించిన వారి హక్కులపై దుష్ప్రచారం చేయడం దారుణమని అన్నారు. హర్యానాలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ప్రధాని నరేంద్రమోడీ రిజర్వేషన్లపై సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్, ఇండియా కూటమి నాయకులు దేశం కన్నా వారి ఓటుబ్యాంకు ముఖ్యమని, ఈ వ్యక్తులు తమ ఓటు బ్యాంకు కోసం దేశాన్ని విభజించారని, వారు ఇండియాను విభజించి రెండు ముస్లిం దేశాలను సృష్టించారని అన్నారు. కలకత్తా హైకోర్టు 2010 తర్వాత జారీ అయిన ఓబీసీ సర్టిఫికేట్లను రద్దు చేసింది. ఈ విషయంలో పశ్చిమ బెంగాల్‌లోని తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వంపై మోడీ విరుచుకుపడ్డారు. పశ్చిమ బెంగాల్‌లో వారు రాత్రికి రాత్రే ముస్లింలకు, చొరబాటుదారులకు ఓబీసీ సర్టిఫికేట్లు జారీ చేశారు. గత 10-12 ఏళ్లలో ముస్లింలకు జారీ చేసిన అన్ని ఓబీసీ సర్టిఫికేట్లను హైకోర్టు రద్దు చేసింది. కలకత్తా హైకోర్టు నిర్ణయాన్ని సీఎం మమతా బెనర్జీ అంగీకరించడం లేదని, వారు ఓబీసీ రిజర్వేషన్లను ముస్లింలకు ఇవ్వాలని కోరుకుంటున్నారు. ఇది ఇండియా కూటమి మనస్తత్వం అని ప్రధాని మోడీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, టీఎంసీ, ఇతర ఇండియా కూటమికి చెందిన పార్టీలు వారి ఓటు బ్యాంకుకు మద్దతు ఇస్తున్నాయని, అయితే మోడీ జీవించి ఉన్నంత వరకు దళితులు, గిరిజనుల రిజర్వేషన్లను ఎవరూ లాక్కోలేరని మీకు భరోసా ఇస్తున్నానని మోడీ అన్నారు. ఇది రాజకీయ ప్రసంగం కాదని, అణగారిన వారి హక్కులకు తాను ఇచ్చే హామీ అని అన్నారు. 2010 తర్వాత పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఇచ్చిన అన్ని ఓబీసీ సర్టిఫికేట్లను కలకత్తా హైకోర్టు బుధవారం రద్దు చేసింది. 1993 చట్టం ప్రకారం క్షఅల కొత్త జాబితాను సిద్ధం చేయాలని పశ్చిమ బెంగాల్ వెనుకబడిన తరగతుల కమిషన్‌ను కోర్టు ఆదేశించింది. దాదాపుగా 5 లక్షల ఓబీసీ సర్టిఫికేట్లు రద్దయ్యాయి. 2010 తర్వాత ఓబీసీ కోటా కింద ఉద్యోగాల్లో ఉన్నవారు, వాటిని పొందే ప్రక్రియలో ఉన్న వారు కోటా నుంచి మినహాయింపబడరు. వారి ఉద్యోగాలపై ఎలాంటి ప్రభావం ఉండదు. కలకత్తా హైకోర్టు తీర్పు తర్వాత, ఈ తీర్పును అంగీకరించ బోమని సీఎం మమతా బెనర్జీ అన్నారు.

## మాచర్ల ఘటనపై తొలగని ఉత్కంఠత

**బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించిన పిన్నెల్లి**

**నరసరావుపేటలో కొనసాగుతున్న గస్తీ**



**అమరావతి,మే23(పీపుల్స్ మోటివేషన్) :**

మాచర్ల ఘటనపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ క్రమంలో పిన్నెల్లి హైకోర్టును ఆశ్రయించారు. ఏపీలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సందర్భంగా మాచర్లలోని పోలింగ్ కేంద్రంలో దూరి ఈవీఎం ధ్వంసం చేసిన ఘటనలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని ఏ1గా చేర్చారు. ఆయన గత కొన్ని రోజులుగా అందుబాటులో లేకపోవడంతో ఆయన కోసం ఏపీ, తెలంగాణ పోలీసులు గాలిస్తున్నారు. ఆయన్ను అరెస్టు చేసేందుకు పోలీసులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో రామకృష్ణారెడ్డి ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ పిటిషన్ దాఖలు చేశారు. అంతకుముందు నర్సరావు పేట కోర్టులో లొంగిపోతారన్న ప్రచారం జోరుగా సాగింది. పోలీసులు పెద్ద మొత్తంలో కోర్టుకు చేరుకున్నారు. విచారణకు పిన్నెల్లి వస్తే అరెస్ట్ చేసేందుకు యత్నిస్తున్నారు. కాగా.. మాచర్ల ఈవీఎం ధ్వంసం ఘటనపై సీరియస్ అయిన సీఈసీ.. ఎమ్మెల్యే అభ్యర్థి పిన్నెల్లిని అరెస్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి అరెస్టుకు పోలీసులు రంగం సిద్ధం చేశారు. పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. ఆయనను అరెస్ట్ చేసేందుకు ప్రత్యేక బృందాలు హైదరాబాద్‌కు వెళ్లాయి. పల్నాడు జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ఈ బృందాలను ఏర్పాటు చేశారు. ఏపీ పోలీసులు, తెలంగాణ స్పెషల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఈ గాలింపు చర్యల్లో పాల్గొంటున్నారు. సంగారెడ్డి జిల్లా కంది వద్ద పిన్నెల్లి కారును స్వాధీనం చేసుకున్న పోలీసులు.. అందులోని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. మొత్తం మూడు చట్టాల పరిధిలో పది సెక్షన్లతో పిన్నెల్లి మీద కేసులు నమోదు చేశారు. ఐపీసీ, ఆర్పీ, పీడీపీపీ చట్టాల పరిధిలో సెక్షన్ల నమోదు చేశారు పోలీసులు. విటన్నింటి నేపథ్యంలో ఆయన తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని హై కోర్టును ఆక్రయించారు. ఇదిలావుంటే రెంటచింతల మండలం పాల్వాయిగేటు పోలింగ్ కేంద్రంలో ఈవీఎంను ధ్వంసం చేసిన కేసులో పిన్నెల్లి ఏ1 నిందితుడిగా ఉన్నారు. ఆయన కోసం ఇప్పటికే ఎస్పీ, డీఎస్పీ ఆధ్వర్యంలో 8 ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. విదేశాలకు పారిపోకుండా ఇప్పటికే లుకౌట్ నోటీసులు కూడా జారీ చేసిన విషయం తెలిసిదే. ఇదిలా ఉండగా నరసరావుపేట కోర్టులో పిన్నెల్లి స్వయంగా లొంగిపోనున్నట్లు వచ్చిన సమాచారం మేరకు 1వ పట్టణ సిఐ సిహెచ్. కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు నరసరావుపేట కోర్టు వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు. కోర్టుకు వచ్చి లొంగిపోతారన్న సమాచారం పట్ల స్పష్టత లేదని శాంతిభద్రతల దృష్ట్యా కోర్టు వద్ద ముందస్తు బందోబస్తు ఏర్పాటు చేశామని సిఐ పేర్కొన్నారు.

## పార్వతీ బరాజ్‌ను సందర్శించిన కేంద్ర బృందం

**పెద్దపల్లి,మే23(పీపుల్స్ మోటివేషన్) :**

పెద్దపల్లి జిల్లా మంథని మండలం సిరిపురం గ్రామ పంచాయతీ పరిధిలో గల పార్వతీ బరాజ్‌ను గురువారం సీడబ్ల్యూపీఆర్ఎస్(సెంట్రల్ వాటర్ పవర్ రీసెర్చ్ స్టేషన్) బృందం సభ్యులు సందర్శించారు. పుణెళి నుంచి వచ్చిన టీం సభ్యులు స్థానిక ఇంజినీరింగ్ అధికారులతో కలసి బరాజ్‌ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బరాజ్ డౌన్ స్ట్రీమ్‌ను, బరాజ్‌లోని పియర్ 60వ గేటును క్షుణ్ణంగా పరిశీలించారు. దాదాపు గంట పాటు ప్రాజెక్టులో కలియతిరిగారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్న సందర్భంలో స్థానిక ఇంజినీరింగ్ అధికారులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. పార్వతీ బరాజ్ సందర్శనలో బృందం సభ్యులు జేఎన్ ఎడ్లబడ్కర్, డాక్టర్ ప్రకాశ్ కే పాలే, డాక్టర్ డీజీ నాయుడుతో పాటు స్థానిక ఇంజినీరింగ్ అధికారులు ఉన్నారు.

## నందికొట్కూరు పోలీస్ స్టేషన్ ఎదుట మహిళల ధర్నా






**నందికొట్కూరు, మే 23 (పీపుల్స్ మోటివేషన్):-**

నందికొట్కూరు పోలీస్ స్టేషన్ ముందు కేజీ రోడ్డుపై మహిళలు బైఠాయించి వాహనాలకు అడ్డుగా పడుకుని గురువారం నిరసనలు తెలిపారు. వారు మాట్లాడుతూ స్టేషన్కు వచ్చిన మహిళల పట్ల సిఐ ప్రకాష్ కుమార్ అసభ్య పదజాలంతో అవమానపరిచాడని ప్రజా సంఘాల మహిళలు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రజియా అనే మహిళ మాట్లాడుతూ సిఐ ప్రకాష్ కుమార్ ఒక కేసులో తనను స్టేషన్కు పిలిపించుకొని అసభ్యకరమైన మాటలతో దూషించి తన ప్రవర్తనతో ఇబ్బంది కలిగించాడంటూ ఆమె తెలియజేసింది. సిఐ ప్రకాష్ కుమార్ గతంలో కూడా మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించాడని ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా ఉన్నతాధికారులు సిఐను సస్పెండ్ చేయాలని రజియా మహిళా సంఘాల నాయకులు కోరారు.

## ఢిల్లీలో ఆగని ఆకతాయి చేష్టలు

**న్యూఢిల్లీ,మే23(పీపుల్స్ మోటివేషన్):**

న్యూఢిల్లీలోని లేడీ శ్రీరామ్ కాలేజి, శ్రీవెంకటేశ్వర కాలేజి ఆఫ్ ఢిల్లీ యూనివర్శిటీలకు గురువారం బాంబు బెదిరిపులు వచ్చాయి. దీంతో ఆయా కాలేజి అధికారులు ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో పోలీసులతోపాటు అగ్నిమాపక సిబ్బంది కాలేజికి చేరుకుని.. ముమ్మర తనిఖీలు చేపట్టారు. బుధవారం న్యూఢిల్లీలోని కేంద్ర హోం శాఖ మంత్రి కార్యాలయానికి సైతం ఇదే తరహా బాంబు బెదిరింపులు అందాయి. దీంతో అప్రమత్తమై కార్యాలయ సిబ్బంది. ఆ తర్వాత బాంబు బెదిరింపు నకిలీదిగా తేల్చారు. అంతకు ముందు ఢిల్లీలోని పాఠశాలలు, ఆసుపత్రులకు సైతం ఇదే తరహా బాంబు బెదిరింపులు వచ్చిన సంగతి తెలిసిందే. అలాగే గతంలో మూడు హోటల్స్‌కు సైతం బాంబు బెదిరింపులు వచ్చాయి.

## థానే జిల్లా కెమికల్ ఫ్యాక్టరీలో మంటలు

**ముంబై,మే23(పీపుల్స్ మోటివేషన్):**

మహారాష్ట్రలో ఓ కెమికల్ ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. థానే జిల్లా డోంబివిలిలో గల ఫ్యాక్టరీలో మంటలు ఎగసి పడ్డాయి. ఫ్యాక్టరీలో గల నాలుగు బాయిలర్లు పేలడంతో ప్రమాదం జరిగింది. మంటలు అంటుకోవడంతో ఫ్యాక్టరీలో నిల్వ ఉన్న రసాయనాలకు అంటుకున్నాయి. దాంతో భారీగా మంటలు చెలరేగాయి. ఆ మంటలు చుట్టుపక్కల ప్రాంతాలకు వ్యాపించినట్టు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన వెంటనే ఫ్యాక్టరీలో ఉన్న కొందరిని రక్షించారు. ప్రమాదంలో ఏడుగురు చనిపోయారు. 48 మందికి గాయాలు అయ్యాయి. 10 ఫైరిరజన్లతో మంటలను ఆర్పుతున్నాయి. మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు నాలుగు గంటల సమయం పట్టొచ్చని అగ్నిమాపక సిబ్బంది చెబుతున్నారు.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

శుక్రవారం । మే । 24 । 2024

జనరల్ న్యూస్ 05

# ఆర్థిక విధానాల్లో పారదర్శకత రావాలి

- మిశ్రమ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తే ప్రమాదం
- పేద,మధ్య తరగతికి గుదిబండగా టాక్స్ విధానం

**న్యూఢిల్లీ,మే23(పీపుల్స్ మోటివేషన్):**

భారతదేశానిది మిశ్రమ ఆర్థిక వ్యవస్థ. ఇందుకు అనుగుణంగా మన ఆర్థిక విధానాలు రూపొందించుకోవాలి. ప్రజలను దొంగల్లాగా చూసే విధానాలు పోవాలి. పనిగట్టుకుని వారి ఇంట్లో తొంగిచూసి, వారు రూపాయి సంపాదించుకున్న కన్నేసి పట్టుకుపోయే విధానం మారాలి. వారు రూపాయి దాచుకున్నా అనుమానించే అడ్డమైన చర్యలు సరికాదు. నిజానికి ప్రజలు కడుపు కాల్చుకుని పొదుపు చేస్తుంటారు. రేపటి అసవరాలకు గాను పొదుపును అలవాటుగా మార్చుకున్నారు. ఇలా కూడబెట్టినదంతా సంపాదనకింద చూపాలంటే ఎలా సాధ్యమన్నది పాలకులు ఆలోచన చేయడం లేదు. ప్రధానంగా బ్యాంకులను ప్రజలకు చేరువ చేయాలి. డబ్బులను ధైర్యంగా బ్యాంకుల్లో వేయగలగాలి. ఇబ్బడిముబ్బడిగా బ్యాంకులు వేస్తున్న వడ్డింపులు దారుణంగగా ఉన్నాయి. టిడిఎస్ విధానంలోనూ మార్పులు రావాలి. ఆర్థిక రంగ సంస్కరణలపై ఆలోచన చేయాలి. బ్యాంకుల్లో వేసిన ప్రతిపైసాకు లెక్క చెప్పడం సాధ్యం కాదు. ఇకపోతే పైసాపైసా పొదుపు చేసుకుని బీమా కట్టినా దానిపైనా జిఎస్టీ వడ్డింపులు దారుణం కాక మరోటి కాదు. ఆరోగ్య బీమాపై జిఎస్టీ ఎంతవరకు సమంజసమో ఆలోచన చేయాలి. అతిగా డబ్బులు పోగయితే దానిగురించి అడగవచ్చు. ఆదాయం చూపమని కోరవచ్చు. కానీ 50 వేలకే లెక్కలు అడగడం వల్ల ప్రజలు బ్యాంకుల వైపు పోవడం లేదు. దాచుకోవాల్సిన డబ్బు విషయంలో ఓ విధానం అంటూ ఉండాలి. అది అక్రమమా సక్రమమా అన్నది గుర్తించకుండా డబ్బు కనిపిస్తే దానిపై పన్ను వేయడం, ఐటి దాడులు చేయడం వల్ల డబ్బులు దాచుకునేందుకు విదేశాలపై ఆధారపడుతున్నారు. నిజానికి దేశంలో నల్లధనం, అవినీతి పోవాలంటే రాజకీయ పార్టీల నుంచే ప్రక్షాళన మొదలవ్వాలి. నల్లధనం రూపంలో రాజకీయ పార్టీలు విరాళాలు తీసుకుని ఓటర్లను కొనుగోలు చేయడానికి వాడుతున్నాయి. ఎన్నికలు అయ్యాక తగిన మెజారిటీ సమకూరని సందర్భాలలో ఎమ్మెల్యేలు లేదా ఎంపీల బేరసారాల కోసం ఈ నల్లధనాన్నే వాడుతున్నారు. వ్యాపారులు, పారిశ్రామిక వేత్తలు రాజకీయ పార్టీలకు ఇస్తున్న విరాళాలలో అత్యధిక భాగం నల్లడబ్బు రూపంలోనే ఉంటోంది. ఈ పరిస్థితిని నివారించకుండా ఎన్ని సంస్కరణలు చేసినా ఫలితం ఉండదు. ప్రజలకు అందని నగదు రాజకీయ పార్టీలకు మాత్రం లభిస్తోంది. ఎన్నికల్లో ఆయా పార్టీలు వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న వైనం చూస్తున్నాం. అన్నిరంగాల్లో మనం ముందంజ వేయాల్సిన దశలో ఇంకా దిగుబడులపై ఆధారపడుతూ ఎగుమతుల విషయంలో లక్ష్యం లేకుండా సాగుతున్నాం. మనం చేపట్టిన సంస్కరణలు ఫలితాలు ఇవ్వడం లేదన్న విషయాన్ని గుర్తించడం లేదు. ఎన్నికలలో డబ్బు అవసరం లేకుండా సంస్కరణలు తీసుకుని రాకుండా ఎన్ని చర్యలు తీసుకున్నా లాభం లేదు. రాజకీయ పార్టీల ప్రధాన లక్ష్యం అధికారమే కనుక, ఆ అధికారం కోసం ఎంతకైనా తెగబడ తాయని ఈ 75 ఏళ్లలో నిరూపితం అయ్యింది. ఆ క్రమంలోనే ఖర్చు వందలు, వేల కోట్ల రూపాయలకు చేరిపోయింది. దేశంలో ఇప్పటికీ సరైన ప్రాజరోగ్య వ్యవస్థ లేదు. వ్యవసాయరంగం కుంగి కృషించిపోతోంది. రైతులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఆహార ధాన్యాలకు మద్దతు ధరలు అందడం లేదు. విద్య మిధ్యగా మారింది. ఉద్యోగాల కల్పన అంతంత మాత్రంగానే ఉంది. ఈ అసమానతల తొలగింపునకు రాజకీయ సంకల్పం బలంగా ఉండాలి. పారదర్శక విధానాలు ఉంటేనే ప్రజలు కూడా పారదర్శకంగా ఉంటారు. ఇకపోతే ఎంపిల దుబారాను అరికట్టాలి. ప్రజాప్రతినిధులకు ఇచ్చేపెన్షన్లు తీసేయాలి. వారి జీతభత్యాల్లో కోతలు పెట్లాలి. ఇది దుబారాను అరికట్టడం కాగాలదు. అలాగే రాజ్యసభ ఎంపీల కోసం గత రెండేండ్లలో రూ.200 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసింది. ఎంపీల ప్రయాణ ఖర్చే రూ.63 కోట్లని ఆర్టీఐ ద్వారా వెల్లడైంది. కరోనా వైరస్ విజృంభించిన 2021-22లో రాజ్యసభ సభ్యుల కోసం ప్రభుత్వం వెచ్చించిన మొత్తం రూ.97 కోట్లు. ఇందులో దేశీయ ప్రయాణాల కోసం రూ.28.5 కోట్లు, అంతర్జాతీయ ప్రయాణాల కోసం రూ.1.28 కోట్లు ఖర్చయింది. అదేవిధంగా ఎంపీల జీతాలు రూ.57.6 కోట్లు, మెడికల్ బిల్లులు రూ.17 లక్షలు, ఆఫీసు ఖర్చులు రూ.7.5 కోట్లని పేర్కొన్నారు. ఎంపీల సమాచార సాంకేతిక సహాయం కోసం రూ.1.2 కోట్లు ఖర్చు చేశారు. 2021-23లో మొత్తం రూ.100 కోట్లు ఖర్చు చేసినట్లు సెక్రటేరియెట్ తెలిపింది. రాజ్యసభ ఎంపీల ఖర్చు వివరాలు కోరుతూ మధ్యప్రదేశ్‌కు చెందిన ఓ వ్యక్తి గతేడాది దాఖలు చేసిన ఆర్టీఐ దరఖాస్తుకు అధికారులు జవాబిచ్చారు.



# రాజ్యాంగ వ్యవస్థల విధ్వంసంపై చర్చించాలి !

దేశంలో రాజ్యాంగ వ్యవస్థల విధ్వంసం అన్న అంశం ఇప్పుడు చర్చగా మారింది. పార్లమెంటు ఎన్నికల్లో ఇప్పుడు ఇవే ప్రధానంగా చర్చకు వచ్చాయి. ఎన్నికలు ముగింపు దశకు చేరుకుంటున్న వేళ పార్టీలకు అతీతంగా అంతా వీటిపై చర్చించాలి. ఎక్కల లోపాలు జరిగాయో గుర్తించాలి. అంతే తప్ప ఎవరికి వారు తాము సచ్ఛీలురమని చెప్పుకోవడానికి లేదు. అయితే దీనికి అంతా ప్రధాని మోడీ కారణమంటూ..ఆయన వైపే వేలెత్తి చూపుతున్నారు. ఎందుకంటే కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ నేతగా ఆయన ప్రధాని హోదాలో ఉన్నారు కనుక విమర్శలు చేయడంలో తప్పులేదు. నిజానికి రాజ్యాంగ వ్యవస్థలను విధ్వంసం చేయడంలో అందరూ ఆరితేరారు. కాంగ్రెస్ ఈ విషయంలో ముందుంటుంది. వారే రాజ్యాంగాన్ని తుంగలో తోక్కడం నేర్పారు. కమ్యూనిస్టులు తమ ఏలుబడిలో ఉన్న రాష్ట్రాల్లో అమలు చేశారు. ఇప్పుడు వీలుకాదు కనుక ఎదుటివారిపై ఏడుస్తున్నారు. ఇక రాజ్యాంగ వ్యవస్థలను తుంగలో తొక్కడంలో అందరూ అందరే. అందులో అందరూ ఆరితేరారు. కేంద్రంలో మోడీ ఎంతగా ముందున్నారో.. రాష్ట్రాల్లో వివిధ పార్టీల సిఎంలు కూడా అదే పనిలో ఉన్నారు. ఎవరూ ఎవరికీ తీసిపోవడం లేదు. ఈ విషయంలో నిజంగానే చర్చ జరగాలి. అధికారం అనుభవించడానికే అన్న తీరుగా పాలకులు పాలన సాగిస్తున్నారు. ఓట్లు వేయాలి కనక ప్రజలకు తాయిలాలతో సరిపుచ్చుతున్నారు. ఇప్పుడు తాజాగా మోడీపై రాజ్యాంగం రద్దు, మార్చుడం వంటి విమర్శలు రావడానికి కారణం లేకపోలేదు. నిజానికి రాజ్యాంగాన్ని అవసరమైన మేరకు మార్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది. అయితే గత పదేళ్లుగా అధికారంలో ఉన్నది మోడీ కనుక ఆయన చర్యలను ఆక్షేపిస్తూ ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చ చేస్తున్నారు. ఎన్నికల్లో ఇదే ప్రధాన అంశంగా చేసుకుని కాంగ్రెస్ తదితర పార్టీలు ప్రచారం చేపట్టాయి. నిజానికి అధికారంలో ఉన్నవారు తమ చేస్తున్న పనులను సమర్థించుకోవడం అలవాటు చేసుకున్నారు. ఇకపోతే బిజెపిని విమర్శించే క్రమంలో ప్రతిదానీకి స్వాతంత్ర్య ఉద్యమం గురించి మాట్లాడడం విపక్షాలకు అలవాటు అయ్యింది. తామంతా స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నామని చెప్పడం కాంగ్రెస్ అలవాటు చేసుకుంది. ఇప్పటికి ఆనాటి ఉద్యమకారులు లేరు. అయినంత మాత్రాన మిగతావారిని మీరు ఉద్యమంలో పాల్గొన్నారా అన్న హేళన చేయడం కాంగ్రెస్, కమ్యూనిస్టులకు బాగా అలవాటు అయ్యింది. కేంద్రం తీసుకుంటున్న ప్రతి చర్యను భారత స్వాతంత్ర్య పోరాట యోధులను అవమానించి నట్టేనని చేస్తున్న విమర్శలకు అర్థం లేదు. నిజానికి ఒకరంటే ఒకరికి పడదు. అధికారంలో ఉన్నవారు తమకు అనుకూలంగా ఉండేలా ప్రారంభో త్సవాలు, శంకుస్థాపనలు చేస్తుంటారు. ఇందుకు కాంగ్రెస్, లెఫ్ట్ పాలిత రాష్ట్రాల సిఎంలు కావచ్చు.. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడున్న ప్రధానులు కూడా మినహాయింపు కాదు. అనేక విషయాల్లో రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతున్నారు. ఇప్పుడు విమర్శలు చేస్తున్న వారు తాము అధికారంలో ఉన్నప్పుడు కూడా ఇలాగే వ్యవహరించారు. ఆనాడు వారు సచ్ఛీలురుగా ఉండివుంటే ఇలా జరిగేది కాదు. సంప్రదాయాలు కొనసాగేవి. ఇదిలావుంటే మోడీ అధికారం లోకి వచ్చిన తరవాత ఈ పదేదేళ్లలో ఇచ్చిన హామీలను అమలు చేసే సంకల్పం లోపించింది. అవినీతి మరక అంటకుండా మోదీ దేశాన్ని పాలించారన్న ప్రకటనలు తప్ప ప్రలకు పెద్దగా ఉపయోగ పడిందేమీ లేదు. అయితే కాంగ్రెస్ తరహా రాజకీయాలకు పెద్ద ఎత్తున తెరతీసారు. తన వ్యక్తిగత ప్రతిష్టను పెంచుకునేలా చేసుకుంటున్నారు. ప్రతిదీ భూతద్దంలో చూపి బ్రహ్మాండంగా చేశామని అంటున్నారు. అలా అయితే కర్నాటకలో ప్రజలు తిరస్కరించేవారుకాదు. ఎన్ని విధాలుగా చెప్పుకున్నా పాలనలో మాత్రం అంతగా దూసుకుని పోవడం లేదు. నోట్లరద్దు, జిఎస్టీతో ప్రజలకున్న ఆశలు అడియాశలయ్యాయి. ప్రధానంగా ధరల పెరుగుదల విషయంలో పట్టింపు లేకుండా పోయాయి. ఆహార ధాన్యాలు ఉత్పత్తి అవుతున్నా వాటికి ధరలు దక్కడం లేదు. గోదాముల్లో ధాన్యం మగ్గుతున్నా బయటకు రావడం లేదు. అలాగే దిగుమతులు కూడా తగ్గడం లేదు. కాంగ్రెస్ తరహా రాజకీయాలు చేస్తున్నారే తప్ప ఆదర్శ రాజకీయాలకు పెట్టింది పేరయిన బిజెపి ఇప్పుడా ముసుగు నుంచి బయటపడింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిష్ఠ మసకబారినా, ప్రధానంగా బిజెపికి రాజకీయాలకు చెరగని మచ్చని తెచ్చి పెట్టాయి. పాలన ఎలా ఉన్నా అవినీతి రహితంగా సాగుతుందన్న పేరు ప్రచారం చేసుకోవడం మినహా ఇతర విషయాలను పెద్దగా పట్టించుకోవడం లేదు. అవినీతి లేకున్నా అక్రమ రాజకీయాలు సాగుతూనే ఉన్నాయి. అమిత్‌షా, మోడీ ద్వయం రాష్ట్రాల్లో చిచ్చు పెట్టి సఫలం అయ్యారు. కాంగ్రెస్ విముక్త భారత్ లక్ష్యంగా చేస్తున్న రాజకీయాలు ఒక్కోసారి వెగటుగా ఉంటున్నాయి. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఇవే విషయాలు ప్రధానంగా చర్చకు దారితీసాయి. పరస్పర విమర్శలు తప్ప చేసిన పనుల గురించి చెప్పుకునే ధైర్యం బిజెపి, కాంగ్రెస్ నేతలకు లేకుండా పోయింది. మిగతా పార్టీలకు, భారతీయ జనతా పార్టీకి చెందిన మోదీ, అమిత్ షాలకు కూడా తేడా లేదని ప్రజలు గుర్తించారు. ఈ క్రమంలోనే తప్పటడుగులు వేస్తున్నారు. దేశమంతటా అన్ని రాష్ట్రాలలో భారతీయ జనతాపార్టీ పతాకం రెపరెపలాడాలన్నది ఈ ఇరువురి నాయకుల కోరిక! ఈ కారణంగానే ఇప్పుడు దక్షిణాదిపై దృష్టిపెట్టారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు నీతి వాక్యాలు వల్లె వేస్తోంది గానీ దేశ రాజకీయాలు ఇవ్వాళ ఇంతలా భ్రష్టుపట్టిపోవడానికి ఆ పార్టీనే ప్రధాన కారణం. గతంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం కూడా అనేక అడ్డదారులు తొక్కింది. రాష్ట్రాలలో అధికారం నిలబెట్టుకోవడం కోసం లేదా అధికారంలో ఉన్న ఇతర పార్టీల ప్రభుత్వాలను కూల్చడం కోసం కాంగ్రెస్ పార్టీ చేయని అరాచకం లేదు. ఇవన్నీ కూడా రాజ్యాంగానికి వ్యతిరేకంగా చేసినవే. ఇప్పుడు కాంగ్రెస్ అడుగుజాడలలో అదే నరేంద్ర మోదీ, అవే ఏజెన్సీలను కాంగ్రెస్ నాయకుల మీదకు ప్రయోగి స్తున్నారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడంలో గానీ, ప్రభుత్వ ఏజెన్సీలను దుర్వినియోగం చేయడంలో గానీ కాంగ్రెస్ ఎప్పుడూ ముందుండేది. ఇప్పుడు అదే పంథాను బిజెపి అనుసరిస్తోంది. మొత్తంగా బిజెపి కాంగ్రెస్‌కన్నా భిన్నంగా ఉండలేకపోతోంది. దీనిని రాజ్యాంగ వ్యవస్థ దుర్వినయోగం అనవచ్చు..రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం అనవచ్చు..మొత్తంగా ప్రజల సంక్షేమానికి చేస్తున్న చర్యలయితే కాదు.

# కర్తవ్యోన్ముఖులను చేసే భగవద్గీత (ఆధ్యాత్మికం)

**తిరుమల,మే23(పీపుల్స్ మోటివేషన్):**

చాలామంది భగవద్గీతను తృణీకరిస్తారు. అదొక మతగ్రంథంగా భావిస్తారు. కానీ తరచిచూ÷-తే..దానిని పరిశీలిసతే అద్భుతమైన పనివిధానం, కర్తవ్యం బోధపడుతుంది. శ్రీకృష్ణ భగవానుడు అర్జునుడికి కర్తవ్య నిర్వహణ ఎట్లా చేయాలో తెలియ చేశారు. అయోమయంగా ఉంటూ తన కర్తవ్య నిర్వహణను పక్కన పెట్టిన సమయంలో.. తపన చెందే హృదయానికి ఉపశమనంగా అనుగ్రహించి నటువంటి మహోపదేశం భగవద్గీత. అర్జునుడికే కాదు, కర్తవ్య నిర్వహణలో ఎదురయ్యే సమస్యలకి సందిగ్ధతకి సమాధానంగా భగవద్గీత ఈ నాటికీ ప్రమాణంగా నిలుస్తుంది, ఏ నాటికీ ప్రమాణంగా నిలుస్తుంది. ఏ పని ఎట్లా చేయాలి,ఎంత వరకు చేయాలి అనే సంశయం కలిగిన వ్యక్తికి ఒక సాధనంగా భగవద్గీత ఉపయోగపడుతుంది. నాకు కర్తవ్యం ఏమిటో తెలియట్లేదు కానీ, 'ఏ శ్రేయస్యం నిశ్చితం భూహితన్మే' నేను శ్రేయస్సుని కోరుకుంటున్నాను, నాకేది శ్రేయస్సో అది చెప్పు అని అర్జునుడు అడిగితే... శ్రేయస్సుని పొందాలి అనుకున్నవాడికే ఏమైనా చెప్పడం అవసరం, ఆ శ్రేయస్సు కోరే వ్యక్తి ఏ స్థాయిలో ఉన్నా అందరికి అందేలా శ్రీకృష్ణ భగవానుడు అందించిన ఉపదేశమే భగవద్గీత. అది వ్యక్తి గతంగా చిన్న స్థాయిలో కావచ్చు, యువ స్థాయిలో కావచ్చు, ఒక గృహస్తుగా జీవించే వ్యక్తి స్థాయిలో కావచ్చు, లేక వ్యాపారమో, వాణిజ్యమో, ఔద్యోగికమో ఏదో రకమైన శ్రేయస్సుని పొందాలి, అది అత్మోజ్జీవనకరమై ఉండాలి అనే వ్యక్తికి భగవంతుడు చేసిన అతి శక్తి వంతమైన ఉపదేశమే శ్రీమద్భగవద్గీత. మనకూ సంశయాలు తీరుతాయి, చేయాల్సిన కర్తవ్యం గుర్తిస్తాం. చేసే తెలివి కలుగుతుంది. జీవితాన్ని సుఖమయం చేసుకుంటాం. ఉపద్రవాలు వస్తూనే ఉంటాయి, అవి ఉపశమించాలి, అపన్నులైన వ్యక్తులను ఆదుకొనే హృదయ సౌకుమార్యం ఏర్పడాలి. మనం చెదరకుండా ఉండేందుకు మనో ధైర్యం ఏర్పడాలి. ఇవన్నీ కలగాలని భగవంతుణ్ణి ప్రార్థిద్దాం. అందుకే భగవద్గీత మనలను కర్తవ్యోన్ముఖులను చేస్తుంది.

# వడ్లకు మద్దతు ధరలపై అబద్దాలు

**ఇచ్చిన హామీలు అమల్లో వెనుకంజ**

**కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీష్ విమర్శలు**

**భూపాలపల్లి,మే23(పీపుల్స్ మోటివేషన్):**

సన్న బియ్యానికే మద్దతు ధర ఇస్తారట.. మన తెలంగాణాలో దొడ్డు బియ్యం ఎక్కువగా పండిస్తామని... పండించిన రైతుల పరిస్థితి ఎంటని బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ప్రశ్నించారు. వడ్లకు బోనస్ అని చెప్పి బోగస్ చేశారని మండిపడ్డారు. బీఆర్‌ఎస్ సీనియర్ నేత మాజీ మంత్రి హరీష్ రావుకాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. గురువారం భూపాలపల్లిలో పర్యటించిన ఆయన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి నుంచి గ్రాడ్యుయేట్ ఎన్నిక జరిగినప్పుడల్లా మనమే గెలిచామని, బిట్స్ పిలానిలో గోల్డ్ మెడలిస్ట్ ఆయన రాకేష్ రెడ్డిని గెలిపించుకోవాలని పిలుపిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అన్నీ తుస్సుమన్నాయని, కాంగ్రెస్ ప్రచారంలో 6 గ్యారంటీల్లో ఐదు అమలు చేసినట్లు ఆ పార్టీ నేతలు చెబుతున్నారని, జాబ్ క్యాలెండర్ పత్తా లేకుండా పోయిందని హరీష్ రావు విమర్శించారు. ఉపాధ్యాయుల మీద లాఠీ ఛార్జ్ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని ఇంతవరకు ఇవ్వలేదని ఆరోపించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగుల జీతాలు పెంచిందని, మహిళా గ్రాడ్యుయేట్‌లు కూడా బీఆర్‌ఎస్‌కు సపోర్ట్ చేస్తున్నారన్నారు. మహిళా పథకం కింద వారికి నెలకు రూ. 2,500 ఇస్తాం అని చెప్పి కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. నిన్న వరంగల్ ఎంజీఎంలో కరెంట్ పోయిందన్నారు. విద్యుత్ ఉద్యోగులను కూడా ఈ ప్రభుత్వం ఇబ్బంది పెడుతుందని హరీష్ రావు పేర్కొన్నారు.

# ఉత్తమ్‌పై ఆరోపణలు సత్యదూరం

**వైట్‌పేపర్ లాంటి వ్యక్తిపై ఇంక్ చల్లడం సరికాదు**

**బీజేఎల్పీ నేత మహేశ్వర రెడ్డిపై జగ్గారెడ్డి విమర్శలు**

**హైదరాబాద్,మే23(పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణ మంత్రులు అంతా కలసి కట్టుగా ఉన్నారని, నేతల్లో ఎలాంటి విభేదాలు లేవని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు. తమ కెప్టెన్ సీఎం రేవంత్ రెడ్డి, రేవంత్ నేతృత్వంలో టీమ్ ప్రజల కోసం పనిచేస్తోందని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. ఐదేళ్లు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగుతారని, అందులో సందేహాలకు తావులేదని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏమీ లేదని తేల్చి చెప్పారు. కొందరు కావాలనే ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. బీజేఎల్పీ నేత మహేశ్వర రెడ్డిపై జగ్గారెడ్డి విరుచుకుపడ్డారు. మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత ఉత్తమ్ కుమార్ రెడ్డిపై అనవసరంగా ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏమీ లేకున్నా.. ఆరోపణలు చేయడం కరెక్ట్ కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉత్తమ్ కుమార్ తెల్లని కాగితం వంటి వారని, అనవసరంగా ఎందుకు ఇంకు చల్లుతారని ప్రశ్నించారు. బట్ట కాల్చి ఉత్తమ్ మీద వేయడం కరెక్ట్ కాదని మహేశ్వర రెడ్డికి సూచించారు. ఉత్తమ్‌ను ఇబ్బంది పెట్టడంలో మహేశ్వర రెడ్డికి ఒనగూరే ప్రయోజనం ఏంటో అర్థం కావడం లేదన్నారు. బీజేఎల్పీ నేత అయినప్పటికీ మహేశ్వర రెడ్డికి తగిన గుర్తింపు లభించలేదని జగ్గారెడ్డి విమర్శించారు. గుర్తింపు కోసమే ఉత్తమ్‌పై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ఆయన చేసే ఆరోపణలకు సంబంధించి ఆధారాలు ఉంటే మీడియా ముందు పెట్టాలని సవాల్ విసిరారు. లేదంటే సైలెంట్‌గా ఉండాలని కోరారు. ధాన్యం కొనుగోలు విషయంలో తెలంగాణ ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుందని స్పష్టం చేశారు.

# గుడివాడ ఎమ్మెల్యే నానికి అస్వస్థత

**ప్రథమ చికిత్స అందించిన వైద్యులు**

**అమరావతి,మే23(పీపుల్స్ మోటివేషన్):**

గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని అస్వస్థతకు గురయ్యారు. గురువారం నాడు తన స్వగృహంలో నందివాడ మండల వైసీపీ నాయకులతో మాట్లాడుతూ సోఫాలోనే ఒక్కసారిగా కొడాలి కుప్పకూలిపోయారు. దీంతో అప్రమత్తమైన నేతలు, గన్‌మెన్లు సపర్యలు చేసి.. వైద్యులకు సమాచారం అందించారు. వెంటనే ఇంట్లో ఉన్న కార్యకర్తలు, నేతలను గన్‌మెన్లు బయటికి పంపించేశారు. ప్రథమ చికిత్స చేసిన అనంతరం కొడాలి నానికి.. వైద్యులు సెలైన్లు ఎక్కిస్తున్నారు. నాని.. అతిగా ఆలోచించడంతో ఆరోగ్య సమస్యలు తలెత్తాయని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని గన్‌మెన్లు, కుటుంబ సభ్యులకు వైద్యులు తెలిపారు. ఈ ఘటన జరిగినప్పుడు కుటుంబ సభ్యులు ఎవరూ ఇంట్లో లేరు. విషయం తెలుసుకుని హైదరాబాద్ నుంచి హుటాహుటిన గుడివాడకు కొడాలి కుటుంబ సభ్యులు బయల్దేరారు. నానికి ఇలా అయ్యిందని తెలుసుకున్న అభిమానులు, వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున కొడాలి ఇంటికి చేరుకుంటున్నారు. అసలేం జరుగుతోందో తెలియక గుడివాడ వైసీపీ శ్రేణులు ఆందోళన చెందుతున్నాయి. అతిగా ఆలోచించాల్సిన అవసరం ఆయనకేంటి..? ఎన్నికల ఫలితాలపై ఆలోచిస్తున్నారా..? లేకుంటే మరేమైనా జరిగిందా అని అభిమానులు ఆలోచనలో పడ్డారు. అయితే ఈ మధ్య నాని ఎక్కువగా అనారోగ్యానికి గురవుతున్నారు. హైదరాబాద్‌లో ఇదివరకు చికిత్సలు చేయించుకున్నా ఆరోగ్యం సెట్ కావట్లేదని కార్యకర్తలు కంగారుపడుతున్నారు. అయితే ఎందుకిలా జరిగిందో.. నాని లేదా కుటుంబ సభ్యులు స్పందిస్తే క్లారిటీ వచ్చే అవకాశం ఉంది..

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# శ్రీధర్ రెడ్డి ముమ్మాటికీ రాజకీయ హత్యే

**మండిపడ్డ మాజీ ఐపిఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**

**వనపర్తి,మే23(పీపుల్స్ మోటివేషన్) :**

సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు అండతో కాంగ్రెస్ నాయకులు రెచ్చిపోతున్నారని.. బిఆర్ఎస్ నేత, నాగర్‌కర్నూలు ఎంపి అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మెచ్చరించారు. దాడులకు బెదిరేది లేదని.. మాఫియాలను రాజ్యాంగబద్ధంగా కుప్పకూల్చే దాకా నిద్రపోనివ్వం ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. వనపర్తి జిల్లాకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు శ్రీధర్‌రెడ్డి గురువారం హత్యకు గురయ్యారు. హత్యాకాండపై ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మండిపడ్డారు. సీఎం, మంత్రి అండతో బీఆర్ఎస్ నాయకులపై పట్టపగలే దాడులు జరుగుతున్నాయని.. ప్రాణాలకు పెను ప్రమాదం పొంచి ఉందని డీజీపీకి ఫిర్యాదు చేసిన పది రోజుల్లోనే శ్రీధర్ రెడ్డి హత్యకు గురయ్యారని ఆయన అన్నారు. ఇది ముమ్మాటికి రాజకీయ హత్యేనని.. తెలంగాణలో ప్రతిపక్షమే ఉండకూడదని పక్కా ప్లాన్ ప్రకారమే కాంగ్రెస్ ప్రభుత్వం హత్యల సంస్కృతికి తెరలేపిందని మండిపడ్డారు. ఇది ప్రజా పాలన కాదని.. ప్రతీకార పాలన అంటూ మండిపడ్డారు. మంత్రి అండదండలతో యథేచ్ఛగా జరుగుతున్న దాడుల్లో అధికార పార్టీ నిందితులను వెంటనే అరెస్ట్ చేసి వారిని పీడీ యాక్ట్ లాంటి చట్టాలను ప్రయోగించి జైల్లో పెట్టకపోవడంతోనే ఇలాంటి వరుస హత్యలు జరుగుతున్నాయని ఆరోపించారు. నిందితులతో కుమ్మక్కైతున్న కొందరు స్థానిక పోలీసు అధికారులను, ఎంతటి వారైనా సరే, వారిపై డిపా÷-టం÷-మెంటల్ ఎంక్వైరీ చేసి తప్పకుండా శిక్షించడంతో పాటు బదిలీ చేయాలన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావును మంత్రి వర్గం నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని.. కొల్లాపూర్, నాగర్ కర్నూల్ , అచ్చంపేట నియోజవర్గాల్లోని సమస్యాత్మక గ్రామాల్లో వెంటనే కేంద్ర బలగాలు, స్పెషల్ పోలీసు బలగాలతో పికెట్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రాణాలకు ముప్పున్న బీఆర్ఎస్, ఇతర ప్రతిపక్ష పార్టీల ప్రజాప్రతినిధులకు వెంటనే రక్షణ కల్పించాలన్నారు. రాష్ట్రంలో అడుగంటిన శాంతిభద్రతలకు నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి, హోంమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## పిన్నెల్లి లొంగిపోతాడంటూ ప్రచారం

**నరసరావు పేట కోర్టు వద్ద భారీగా పోలీస్ పహారా**

**పల్నాడు,మే23(పీపుల్స్ మోటివేషన్) :**

పల్నాడు జిల్లా మాచర్ల వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి బాగోతం అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలోనే పిన్నెల్లి నరసరావుపేట కోర్టు ఆవరణలో లోంగిపోతారని తెలుస్తోంది. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆ ప్రాంతంలో పెద్ద ఎత్తున మోహరించి పహారా కాస్తున్నారు. అయితే ఇది కేవలం అనుమానమేనని పోలీసులు వెల్లడించారు. మరోవైపు నరసరావుపేటకు సిట్ అధికారులు మరోసారి చేరుకున్నారు. టూ టౌన్ పట్టణ పీఎస్ పరిధిలో హింసాత్మక ఘటనలపై విచారణ చేస్తున్నట్లు తెలిపారు.ఇక రెంటచింతల మండలం పాల్వాయి గేట్ పోలింగ్ కేంద్రంలో ఈవీఎంను ధ్వంసం చేసిన కేసులో పిన్నెల్లి ఏ1 నిందితుడుగా ఉండగా, ఆయన కోసం ఇప్పటికే పోలీసులు 8 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసిన గాలిస్తున్నాయి. అయితే నిన్న తెలంగాణ సంగారెడ్డి పరిధిలో పిన్నెల్లి పోలీసుల నుంచి తప్పించుకున్నారు. ఆ క్రమంలో అతని కారును గుర్తించిన పోలీసులు గన్ మెన్, డ్రైవర్ ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అంతేకాదు పిన్నెల్లి విదేశాలకు పారిపోకుండా ఇప్పటికే లుకౌట్ నోటీసులు కూడా జారీ చేశారు.

## జిల్లాలో బోల్తాపడ్డ బస్సు: ఇద్దరు చిన్నారుల మృతి

**కర్నూలు,మే23(పీపుల్స్ మోటివేషన్):**

కర్నూలు జిల్లా కోడుమూరు సమీపంలో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి 40 మందికిపైగా ప్రయాణికులతో ఆదోనికి వెళ్తున్న బస్సు గత అర్ధరాత్రి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న 40 మందికి తీవ్ర గాయాలయ్యాయి. హైదరాబాద్‌కు చెందిన లక్ష్మి (13), గోవర్ధని (8) అనే ఇద్దరు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రులు కోడుమూరు, కర్నూలు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. బస్సు డ్రైవర్ ముందు వెళ్తున్న వాహనాన్ని ఓవర్ టేక్ చేసే క్రమంలో వేగంగా నడపడంతో కోడుమూరు-ప్యాలకుర్తి మధ్య ప్రమాదం జరిగింది.

## నేడు వ్యవసాయ విశ్వవిద్యాలయంలో విత్తన మేళా

**హైదరాబాద్,మే23(పీపుల్స్ మోటివేషన్):**

వానాకాలం సీజన్ సందర్భంగా రైతులను నకిలీ విత్తనాలపై అప్రమత్తం చేసి, మేలైన వంగడాలు అందించాలని తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నిర్ణయించింది. ఇందుకోసం ఈ నెల 24న రాజేంద్రనగర్‌లోని విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో, జగిత్యాల, పాలెం, వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానాలు, 16 కృషి విజ్ఞాన కేంద్రా(కేవీకే)ల్లో విత్తన మేళాలను నిర్వహించనుంది. వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో మేళా శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కానుంది. వ్యవసాయ పరిశోధనా మండలి సంస్థలు ఐఐఎంఆర్, ఐఐఓఆర్, ఐఐఆర్‌ఆర్‌లతోపాటు వ్యవసాయ, ఉద్యాన, పశువైద్య శాఖలు ఇందులో పాల్గొననున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా జరిగే విత్తనమేళాల్లో 16 పంటల్లో 67 రకాలకు సంబంధించి దాదాపు 12 వేల క్వింటాళ్ల విత్తనాలను రైతులకు విక్రయించేందుకు అందుబాటులో ఉంచనున్నారు. వ్యవసాయంలో ఆధునిక సాంకేతికతపై రైతుల సందేహాలు తీర్చటానికి ఆయా పంటల ప్రధాన శాస్త్రవేత్తలతో చర్చాగోష్ఠి ఏర్పాటు చేస్తున్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాలకు సంబంధించిన ప్రదర్శన సైతం నిర్వహిస్తున్నామని వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధన సంచాలకుడు రఘురామిరెడ్డి తెలిపారు.

# కీచక కిషన్ సస్పెన్షన్

- **విధుల్లో నుంచి తొలగించిన జిహెచ్ఎంసి**
- **నివేదిక అందించాలని ఆదేశించిన మేయర్**

**హైదరాబాద్,మే23(పీపుల్స్ మోటివేషన్):**

గాజులరామారంలో ఫీల్డ్ ఆఫీసర్ కిషన్ లీలలు వెలుగులోకి వరావడంతో మేయర్ గద్వాల విజయలక్ష్మి సీరియస్ అయ్యారు. తక్షణ చర్యలకు ఆదేశించారు. కిషన్‌ను సస్పెండ్ చేయడంతో పాటు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఓ మహిళా పారిశుద్ధ్య సిబ్బందిని లైంగికంగా వేధించిన ఘటన తీవ్ర కలకలం రేపింది. బాధిత మహిళకు సంబంధించిన వీడియోలు కూడా బయటకు వచ్చాయి. దాంతో బాధితురాలు మీడియా ముందుకు వచ్చి జరిగిన మొత్తం చెప్పింది. మహిళను వేధించిన ఫీల్డ్ ఆఫీసర్‌పై గ్రేటర్ అధికారులు చర్యలు తీసుకున్నారు. కిషన్‌ను సస్పెండ్ చేస్తున్నామని ప్రకటించారు. అలాగే గాజులరామారం ఘటనపై మేయర్ గద్వాల విజయలక్ష్మి స్పందించారు. మహిళ ఉద్యోగిని వేధించడాన్ని సీరియస్‌గా తీసుకున్నారు. ఘటనపై పూర్తిస్థాయి నివేదిక అందజేయాలని జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్‌కు ఆదేశాలు జారీచేశారు. నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు ఉండనున్నాయి. ఇప్పటికే కిషన్‌ను విధుల నుంచి తొలగించారు. కుత్బుల్లాపూర్ పరిధిలో గల గాజులరామరం 25 సర్కిల్ పరిధిలో శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్‌గా కిషన్ పనిచేస్తున్నాడు. అక్కడ పనిచేసే ఓ పారిశుద్ధ్య కార్మికురాలిపై కన్నేశాడు. తాను చెప్పినట్టు వినాలని, లేదంటే వేధింపులు తప్పవని బెదిరించాడు. ఓ గదిలోకి తీసుకెళ్లి లైంగిక వేధింపులకు పాల్పడేవాడు. ఆ తతంగాన్ని ఫోన్‌లో రికార్డ్ చేసేవాడు. ఆ వీడియోలు బయటకు రావడంతో కిషన్ ఆగడాలు వెలుగులోకి వచ్చాయి. ఆ వీడియోలు చూసి ఇతర కార్మికులు ప్రశ్నించారు. ఎవరికి చెప్పొద్దని డబ్బు ఆశ చూపాడు. 14 మందికి తలా రూ.10 వేల చొప్పున ముట్ట జెప్పాడు. అయినప్పటికీ ఆ వీడియోలు వైరల్ అయ్యాయి. అతనిపై చర్యలు తీసుకోవాలని కార్మికులు డిమాండ్ చేశారు. ఇప్పటికే విధుల నుంచి తప్పించారు. పూర్తి నివేదిక ఆధారంగా చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

## డ్రగ్స్ టెస్ట్‌లో అడ్డంగా దొరికిన నటి హేమ

- **బ్లడ్ శాంపిల్స్‌లో డ్రగ్స్ నమూనాల గుర్తింపు**
- **నమూనాలా ఆధారంగా చర్య తీసుకునే ఛాన్స్**

**బెంగళూరు,మే23(పీపుల్స్ మోటివేషన్):**

బెంగుళూరు శివార్లలో జరిగిన రేవ్ పార్టీలో రోజు రోజుకీ కొన్ని సంచలన విషయాలు బయటపడుతున్నాయి. రేవ్ పార్టీలో పాల్గొన్న నటి హేమ బ్లడ్‌ఓ డ్రగ్స్ నమూనాలు ఉన్నట్లు గుర్తించారు. రేవ్ పార్టీలో పాల్గొన్నా వారందరి రక్త నమూనాలు సేకరించిన బెంగుళూరు పోలీసులు పరీక్షకి పంపించిన విషయం తెలిసిందే. ఇప్పుడు అందులో టాలీవుడ్ నటి హేమ రక్త నమూనాల్లో డ్రగ్స్ ఉన్నట్లు నార్కొటిక్ టీమ్ పేర్కొంది. ఇప్పుడు ఈ విషయంతో రేవ్‌పార్టీతో తనకు ఎలాంటి సంబంధం లేదని హేమ చెప్పిన మాటలు అన్ని అబద్ధాలే అని తేలిపోయింది. ఈ రేవ్ పార్టీ తరువాత హేమ తాను అక్కడ లేనట్టుగా చిత్రీకరించడానికి బిర్యానీ ఎలా చేస్తారు లాంటి మామూలు వీడియోలు విడుదల చేసి ప్రజలను తప్పుదోవ పట్టించడానికి చాలా ప్రయత్నాలు చేసింది. కానీ ఇప్పుడు ఆమె రక్త నమూనాలో మాదకద్రవ్యాలు తీసుకున్నట్టుగా రూఢీ కావటంతో ఇక ఆమె ఎన్ని చెప్పినా, ఆమె ఆ పార్టీలో వుంది, మాదకద్రవ్యాలు సేవించింది అనే విషయం స్పష్టం అయింది. 'సన్ సెట్ టు సన్ రైజ్ విక్టరీ' పేరుతో బెంగళూరు ఎలక్ట్రానిక్ సిటీ జీఆర్ ఫామ్ హౌస్‌లో గత ఆదివారం రేవ్‌పార్టీ నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ రేవ్‌పార్టీలో పాల్గొన్న 103 మంది రక్త నమూనాలను ఇటీవల బెంగళూరు నార్కొటిక్ టీమ్ సేకరించింది. 103 మందిలో మొత్తం 86 మంది డ్రగ్స్ తీసుకున్నట్లు తేలింది. 59 మంది పురుషుల, 27 మంది మహిళల రక్త నమూనాలు పాజిటివ్ అని తేలింది. నటి హేమ కూడా డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధారణ అయింది. రక్త నమూనాలు పాజిటివ్‌గా తేలిన వారందరికీ సీసీబీ సమన్లు జారీ చేయనుంది. అదే రేవ్‌పార్టీ జరిగిన ఫామ్‌హౌస్‌లోనే నటి హేమ ఉందని, ఆమె వీడియో అక్కడే రికార్డ్ చేసిందని బెంగళూరు పోలీసులు ఓ ప్రకటన విడుదల చేశారు. తాను రేవ్‌పార్టీలో పాల్గొనలేదని, ఆ సమయంలో హైదరాబాద్‌లోనే ఉన్నానని హేమ అప్పట్లో ఓ వీడియో విడుదల చేసిన సంగతి తెలిసిందే. అయితే రేవ్‌పార్టీకి తాను వెళ్లలేదంటూ రిలీజ్ చేసిన వీడియోలో ఆమె ఏ డ్రస్‌తో ఉన్నారో, బెంగళూరు పోలీసులు విడుదల చేసి ఫొటోలోనూ అదే డ్రస్‌లో ఉన్నారు. దాంతో హేమ చెప్పేది అబద్ధం అని అప్పుడే స్పష్టం అయింది. అయినా కూడా హేమ తాను హైదరాబాద్‌లోనే ఉన్నానంటూ మరో వీడియో వదిలారు. చివరకు బ్లడ్ శాంపిల్స్ పాజిటివ్‌గా రావడంతో ఆమె బండారం బయటపడింది.డ్రగ్స్ టెస్ట్‌లో హేమకి పాజిటివ్ వచ్చినట్లు పోలీసులు తెలిపారు. హేమతో పాటు డ్రగ్స్ టెస్ట్‌లో మొత్తం 86 మందికి పాజిటివ్ వచ్చినట్లు పోలీసులు ప్రకటించారు. హేమను బాధితురాలుగా పరిగణించే అవకాశముంది.

## ఎస్ఐ పై ఎస్సీ,ఎస్టీ కమిషన్‌ల ఫిర్యాదు

- **చర్యలు తీసుకోవాలన్న దంపతులు**

**హైదరాబాద్,మే23(పీపుల్స్ మోటివేషన్):**

మధురానగర్ పోలీసుల తీరు వివాదాస్పదమైంది. స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ మాధవిపై ఎస్సీ, ఎస్టీ కమిషన్‌తో పాటు.. వెస్టుజోన్ డీసీపీ విజయ్‌కుమార్‌కు బాధితులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేయడానికి స్టేషన్‌కు వెళ్లిన దంపతులను కులంతో పేరుతో దూషించడంతో పాటు వారిపట్ల అనుచితంగా ప్రవర్తించి మహిళా బాధితురాలిని కాలితో తన్ని అవమానించిందని బాధితులు బుధవారం ఎస్సీఎస్టీ కమిషన్‌ను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. వెస్ట్‌జోన్ డీసీపీ విజయ్‌కుమార్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈనెల 17వ తేది రాత్రి 9గంటల ప్రాంతంలో ఎర్రోళ్ల రమేష్ మధురానగర్‌లోని మధురావైన్స్‌కు మద్యం కొనుగోలు చేసేందుకు వెళ్లాడు. అక్కడ డబ్బులు చెల్లించే విషయంలో వైన్‌షాపు సిబ్బందికి అతడికి వివాదం తలెత్తింది. దాంతో వైన్‌షాపు సిబ్బంది రమేష్‌ను కొట్టారు. ఈ విషయంపై ఫిర్యాదు చేసేందుకు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లగా ఆస్పత్రికి వెళ్లి గాయాలు చూపించి ఎమ్ఎల్‌సీ (మెడికోలీగల్ కేసు) తీసుకురమ్మని తెలిపారు. అందు కోసం ఎస్ఆర్ నగర్‌లోని ప్రభుత్వ ఆస్పత్రికి రమేష్ భార్య సాజిదాబేగం వెళ్లారు. ఈలోపు కానిస్టేబుల్ ఫోన్‌చేసి వైన్‌షాపు వద్దకు రమ్మన్నాడు. దాంతో ఇద్దరూ వైన్‌షాపునకు వచ్చారు. అక్కడకు రాగానే తన భార్యపట్ల వారు గుసగుసలాడారని, దీంతో ఆమె ఆవేశంలో వారితో వాగ్వాదానికి దిగిందని, ఆ సమయంలో వారు తన భార్యతో అసభ్యంగా ప్రవర్తించారని చెప్పాడు. అనంతరం కానిస్టేబుల్ రమేష్, సాజిదాను పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు. అక్కడ ఎస్ఐ ఏ.మాధవిరెడ్డి కేసు వివరా లు తీసుకునే క్రమంలో అసభ్యంగా మాట్లాడిందని, తమపై కోపంతో తనను కొట్టిందని, కాలుతో తన ప్రైవేట్ ప్రదేశంలో తన్నిందని సాజిదా తన భర్తతో కలిసి వెళ్లి ఎస్సీఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదుచేశారు. వైన్‌షాపు నిర్వాహకులపై ఒక కేసు నమోదు చేసి, తమపై రెండు కేసులు నమోదు చేసిందని తెలిపారు. తమపై దాడిచేసి కులం పేరుతో దూషించిన మహిళా ఎస్ఐ మాధవిపై చర్యలు తీసుకో వాలని కోరుతూ ఎస్సీ ఎస్టీ కమిషన్‌ను ఆశ్రయించిన ఎర్రోళ్ల రమేష్ సాజిదాలు వెస్ట్‌జోన్ డీసీపీ విజయ్‌కుమార్‌కు కూడా ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై మధురానగర్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్‌రెడ్డి స్పందిస్తూ.. రమేష్ సాజిదా బేగంలో తమ సిబ్బందిపై అసత్య ప్రచారం చేస్తున్నారని, అలాంటి ఘటన పోలీస్ స్టేషన్‌లో జరగలేదని వివరించారు.

## జూన్ 5 తరవాత భారాసా దుకాణం బంద్

**కార్యకర్తలే పార్టీ నేతలపై తిరగబడతారు**

**కెటిఆర్ నోరు అదుపులో పెటుకోకుంటే ఖబర్దార్**

**మంత్రి కోమటిరెడ్డి ఘాటు విమర్శలు**

**హైదరాబాద్,మే23(పీపుల్స్ మోటివేషన్):**

ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే జూన్ 5 తర్వాత భారాస దుకాణం మూతపడుతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాల అనంతరం భారాస నేతలను ఆ పార్టీ కార్యకర్తలే వెంటపడి కొడతారన్నారు. గురువారం హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర సంపదనంతా దోచుకున్నది చాలక కేసీఆర్ కుటుంబం దిల్లీకి వెళ్లింది. అవినీతి చేయకుండానే భారాస ఎమ్మెల్సీ కవితపై 8 వేల పేజీల ఛార్జిషీట్ దాఖలు చేశారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి అప్పుల ఖజానా మాత్రమే ఇచ్చారని మండిపడ్డారు. ఇకపోతే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నోరు అదుపులో పెట్టుకోవాలంటూ కేటీఆర్‌కు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. మరోసారి తమ ముఖ్యమంత్రి రేవంత్‌ని తిడితే పరిస్థితి తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. కేటీఆర్ బచ్చా అని.. తండ్రి పేరు చెప్పుకుని మంత్రి అయ్యారని ఎద్దేవా చేశారు. కానీ, రేవంత్ రెడ్డి ఇండిపెండెంట్‌గా గెలిచి లీడర్ అయ్యారని పేర్కొన్నారు. రేవంత్ వయసులో పోలిస్తే కేటీఆర్ చిన్న పిల్లాడు అని వ్యాఖ్యానించారు. సిరిసిల్లలో కేకే మహేందర్ రెడ్డి పొట్ట కొట్టి కేటీఆర్ ఎమ్మెల్యే అయ్యాడని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల రిజల్ట్స్ తరువాత బీఆర్ఎస్ భూస్థాపితం అవడం ఖాయం అని అన్నారు. మేడిగడ్డ మాదిరిగానే బీఆర్ఎస్ పార్టీ కూలిపోవడం ఖాయం అన్నారు. కేసీఆర్ కూతురు కవిత చేసిన పనికి రాష్ట్రం పరువు పోతోందని వ్యాఖ్యానించారు. 5వ తేదీ నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలే కేటీఆర్, హరీష్ రావుని తరిమి కొడుతారని అన్నారు. నందినగర్ నుండి కారులో న్యూట్రల్‌లో వెళ్లినా అసెంబ్లీకి చేరుకోవచ్చునని.. కట్టే పట్టుకొని అసెంబ్లీకి రాలేదు కానీ, బీజేపీ కోసం కెసిఆర్ బస్సులో తిరిగారని కేసీఆర్‌పై విమర్శలు గుప్పించారు. అసలు తెలంగాణ కోసం కొట్లాడింది తామేనని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి రెండు మూడు స్థానాల్లో డిపాజిట్ వస్తుందని.. అన్ని స్థానాల్లో ఓడిపోతుందని మంత్రి కోమటిరెడ్డి జోస్యం చెప్పారు. 12 రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ లేకుండా పోతుం దన్నారు. 5వ తేది తర్వాత తెలంగాణ భవన్‌కి తాళం వేసుకోవాల్సి వస్తుందన్నారు. కవితకు బెయిల్ రావట్లేదని కేటీఆర్ పూర్తిగా ఫ్రస్టేషన్‌లోకి వెళ్లారని.. అందుకే ఇష్టారీతిన తమ ప్రభుత్వంపై కారుకూతలు కూస్తున్నా రంటూ కేటీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు ఉచిత బస్సు ఇస్తున్నందుకు మా రేవంత్‌ని తిడుతున్నావా? 500 రూపాయలకు సిలిండర్, ఉచిత విద్యుత్ ఇవ్వడమే మేం చేస్తున్న పాపమా? హాస్టల్స్, పేదవారికి ఇచ్చే ఉచిత బియ్యం పూర్తిగా సన్నబియ్యం ఇద్దామనుకోవడం తప్పా? మేం ఇచ్చిన నోటిఫికేషన్ కాంగ్రెస్ క్లెయిమ్ చేసుకుంటుంది అంటున్నావ్. మరి మీరే ఉద్యోగాలు ఎందుకు ఇవ్వలేక పోయారని ప్రశ్నించారు. మా ముందు చూపుతోనే హైదరాబాద్ అభివృద్ధి జరిగింది. కేసీఆర్ చేసిన పనికి మూడు డ్యాములు కొట్టుకొని పోయే ప్రమాదం ఉందని నిపుణులు చెప్తున్నారు. కాళేశ్వరం పేరుతో కోట్ల రూపాయలు వృధా చేశారు. వైన్ షాపుల పేరు మీద కేసీఆర్ నాన్ రిఫండబుల్ పైసలు గుంజిండు. ఏకకాలంలో రుణమాఫీ చేయబోతున్నాం. మల్లన్నపై కేసులు ఉన్నాయని అంటున్నావ్.. మీ చెల్లిపై 8000 పేజీల ఛార్జ్ షీట్ పై ఏమంటావ్ కేటీఆర్? మహేశ్వర్ రెడ్డి ఏం పైరవీ చేసుకొని పదవి తెచ్చుకున్నారు? ఆయన పేరు పలకాలంటే సిగ్గుగా ఉంది?' అని కేటీఆర్‌పై తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. తెలంగాణ బీజేఎల్పీ నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డిపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. ఈ డిపార్ట్‌మెంట్‌కి వెళ్లినా మహేశ్వర్ రెడ్డి ఆర్టీఐ అప్లికేషన్లే ఉంటున్నాయని అన్నారు. బ్లాక్ మెయిల్ చేసి పైసలు సంపాదించాలని మహేశ్వర్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి ఆరోపించారు. ఆర్టీఐలు కోరుతున్న మహేశ్వర్ రెడ్డి.. నిర్మల్ నియోజకవర్గానికి ఏం కావాలని ఒక్కసారైనా అడిగారా? అని మంత్రి ప్రశ్నించారు. ఇకపోతే జిల్లాల్లో మున్సిపాలిటీల అనుమతులు లేకుండానే భారాస కార్యాలయాలు నిర్మించారు. ప్రభుత్వ ఆస్పత్రుల భవనాలు 14 అంతస్తులు మించరాదని నిబంధనలు చెబుతున్నాయి. ఎల్బీనగర్ ఆస్పత్రి స్థలానికి ఎన్‌వోసీ లేకుండా నిర్మాణం చేపట్టారు. ఆడిటోరియానికి కాళోజీ పేరు పెట్టాలంటే పెట్టలేదు. నల్గొండ జిల్లాకు ఎస్ఎల్‌బీసీ సొరంగం మంజూరు చేయిస్తే.. భారాస ప్రభుత్వం నిలిపివేసిందని విమర్శలు చేశారు. ఇచ్చిన హామీలను ప్రాధాన్య క్రమంలో నెరవేర్చుకుంటూ వెళ్తున్నామని, వేసవిలో వడగళ్ల వాన కారణంగా పంటనష్టం జరిగితే రైతులకు రూ.1500 కోట్ల పరిహారం చెల్లించినట్లు వెల్లడించారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
శుక్రవారం । మే । 24 । 2024



# బిజెపి ఎంపి జయంత్ సిన్హాకు నోటీసులు

- **ఎన్నికల ప్రచారంలో పాల్గొనకపోవడంపై ఆక్షేపణ**

**రాంచీ,మే23(పీపుల్స్ మోటివేషన్):**

ఎన్నికల ప్రచారంలో ఎందుకు పాల్గొనలేదంటూ పార్టీ ఇచ్చిన షోక్ నోటీసుపై బీజేపీ సీనియర్ నేత, హజారీబాగ్ ఎంపీ జయంత్ సిన్హా స్పందించారు. షోకాజ్ నోటీసు చూసి ఆశ్చర్యపోయానన్నారు. ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో ఎందుకు ఓటు వేయలేదని, ఎన్నికల ప్రచారంలో ఎందుకు పాల్గొనలేదో వివరణ అడుగుతూ బీజేపీ జార్ఖండ్ ప్రధాన కార్యదర్శి ఆదిత్య సాహు షోకాజ్ నోటీసు జారీ చేశారన్నారు. వ్యక్తిగత కారణాత రీత్యా తాను విదేశాల్లో ఉండటంతో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు ఉపయోగించుకున్నట్లు ఆయన తన సమాధానంలో పేర్కొన్నారు. షోకాజ్ నోటీసుపై రెండు పేజీల వివరణతో కూడిన లేఖను జయంత్ సిన్హా అందజేశారు. షోకాజ్ నోటీసు చూడగానే తాను షాకయ్యానని.. ఆ లేఖ మీడియాలో ప్రత్యక్షమవ్వడంతో మరింత ఆశ్చర్యానికి గురయ్యానని సిన్హా తెలిపారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేయబోనని తాను ఈ ఏడాది మార్చి2న ప్రకటించిన విషయాన్ని లేఖలో పొందుపర్చారు. బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డాతో మాట్లాడిన తర్వాత ఈ లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయకూడదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. హజారీబాగ్ అభ్యర్థిగా పార్టీ మనీష్ జైస్వాల్‌ను ప్రకటించిందని, మార్చి8న ఆయనకు తాను అభినందనలు తెలిపడం ద్వారా ఆయన అభ్యర్థిత్వానికి మద్దతు తెలిపానన్నారు. తాను ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని పార్టీ భావించి ఉంటే తనను సంప్రదించి ఉండేవారని.. జార్ఖండ్‌కు చెందిన పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే లేదా పార్టీ ముఖ్య నాయకులు ఎవరూ తనను సంప్రదించలేదని సిన్హా లఏఖలో తెలిపారు. పార్టీ బహిరంగ సభలు లేదా సంస్థాగత సమావేశాలకు తనను పిలవలేదన్నారు. లోక్‌సభ స్పీకర్‌కు సమాచారం ఇచ్చిన తర్వాత వ్యక్తిగత పనుల కారణంగా మే10వ తేదీన విదేశాలకు వెళ్లానని జయంత్ సిన్హా స్పష్టం చేశారు. పార్టీ తనను ఎలాంటి కార్యక్రమాలకు పిలవకపోవడంతో తన అవసరం లేదనిపించిందన్నారు. విదేశాలకు వెళ్లే ముందు తాను పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నట్లు తెలిపారు. తాను ఓటు వేయలేదని ఆరోపించడం సరికాదన్నారు. పార్టీలో తన బాధ్యతలను ఎంతో నిబద్ధతతో, నిజాయితీతో నిర్వర్తించానని.. అలాగే తన పనితీరుకు ఎన్నోసార్లు ప్రశంసలు లభించిన విషయాన్ని లేఖలో సిన్హా గుర్తుచేశారు. తనకు పార్టీ అందించిన షోకాజ్ నోటీసుపై మీడియాలో ప్రచారం కావడం నిరాశపర్చిందన్నారు. ఈ లేఖను బహిరంగ పర్చడం తన దృష్టిలో సరికాదన్నారు. ఇటువంటి వైఖరి అంకితభావంతో పనిచేసే పార్టీ కార్యకర్తలను నిరాశపరచడమే అవుతుందన్నారు. పార్టీ కోసం విధేయతతో పనిచేసే తనను కావాలని టార్గెట్ చేసినట్లు కనిపిస్తోందని సిన్హా తన వివరణలో పేర్కొన్నారు.

## ఎపిలో ఎన్‌డిఎ కూటమిదే అధికారం

- **చంద్రబాబు సిఎంగా ప్రమాణం చేస్తారు**
- **నర్సాపురం ఎంపి రఘురామ ధీమా**



**భీమవరం,మే23(పీపుల్స్ మోటివేషన్) :**

రాష్ట్రంలో ఇటీవల ఎన్నికలు పూర్తి కాగా, అందరూ ఎన్నికల్లో ఎవరు గెలుస్తారని ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే పలు సర్వేలు అనేక రకాల రిపోర్టులను వెల్లడించాయి. కానీ ప్రజలు మాత్రం ఎవరికీ పట్టం కట్టారో తెలియాలంటే మాత్రం జూన్ 4 వరకు ఆగాల్సిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో వచ్చేది మాత్రం తప్పకుండా టీడీపీ కూటమి అని నర్సాపురం ఎంపీ రఘు రామకృష్ణం రాజు ధీమా వ్యక్తం చేశారు. ఈ క్రమంలో మరికొన్ని రోజుల్లో రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు అమరావతిలో తప్పకుండా ప్రమాణస్వీకారం చేస్తారని రఘురామ అభిప్రాయం వ్యక్తం చేశారు. టీడీపీ కూటమికి 125 సీట్లు తగ్గకుండా వస్తాయని రఘు రామకృష్ణంరాజు అన్నారు. అదే సమయంలో విశాఖపట్నంలో జగన్, కేఏ పాల్ పిచ్చి ఆసుపత్రిలో ప్రమాణ స్వీకారం చేస్తారని రాజు ఎద్దేవా చేశారు. మరోవైపు వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రిగ్గింగ్ ఆపడానికి వెళ్లారని సాక్షిలో రాయడం విడ్డూరంగా ఉందన్నారు. రిగ్గింగ్ ఆపడానికి వెళ్లిన ఆయన పారిపోవాల్సిన పని ఏముందని ఈ సందర్భంగా రఘురామ ప్రశ్నించారు. వారి పార్టీలో ఉన్నవారు ఎన్ని తప్పులు చేసినా కూడా వారికి మాత్రం కనిపించడం లేదని దుయ్యబట్టారు.

## బీఆర్ఎస్ నేత శ్రీధర్‌రెడ్డి దారుణహత్య

**కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే**

**వనపర్తి,మే23(పీపుల్స్ మోటివేషన్):**

వనపర్తి జిల్లాలో బీఆర్ఎస్ నాయకుడు శ్రీధర్‌రెడ్డి (45) దారుణహత్యకు గురయ్యారు. కొల్లాపూర్ నియోజకవర్గం చిన్నంబావి మండలం లక్ష్మీపల్లిలో గత అర్ధరాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. రాత్రిపూట ఆరుబయట నిద్రిస్తున్న ఆయనను గుర్తుతెలియని వ్యక్తులు గొడ్డలితో తల నరికి చంపేశారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీధర్ రెడ్డి (45) కుటుంబాన్ని కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పరామర్శించారు. తన అనుచరుడు బొడ్డు శ్రీధర్ రెడ్డి భౌతికకాయాన్ని చూసి హర్షవర్ధన్ రెడ్డి కంటతడి పెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజకీయ కక్ష్యతోనే శ్రీధర్‌రెడ్డిని హత్య చేశారని ఆయన ఆరోపించారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులే లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయన్నారు. ఇటీవల బీఆర్ఎస్ మద్దతుదారులపై వరుసగా దాడులు జరుగుతున్నాయని హర్షవర్ధన్‌రెడ్డి చెప్పారు. దీనిపై డీజీపీకి ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. కాగా కొల్లాపూర్ నియోజకవర్గం చిన్నంబావి మండలం లక్ష్మీపల్లిలో గత అర్ధరాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. రాత్రిపూట ఆరుబయట నిద్రిస్తున్న ఆయనను గుర్తుతెలియని వ్యక్తులు గొడ్డలితో తలనరికి చంపేశారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం ఉదయం కొల్లాపూర్‌కు బయలుదేరారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీధర్ రెడ్డి హత్యకు గురైన నేపథ్యంలో వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం లక్ష్మీపల్లి గ్రామంలో శ్రీధర్ రెడ్డి కుటుంబ సభ్యులను కేటీఆర్ పరామర్శించనున్నారు. కేటీఆర్ వెంట శ్రీనివాస్ గౌడ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, గువ్వల బాలరాజు, మన్నె క్రిశాంక్, పలువురు నేతలు ఉన్నారు.

## ప్రధాని మోడీ ప్రచారాలపై ఇసి మౌనం

**రాజ్యాంగ వ్యతిరేక వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలి**

**సిపిఐ నేత నారాయణ విమర్శలు**

**అమరావతి,మే23(పీపుల్స్ మోటివేషన్):**

ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ రాజ్యాంగానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నప్పటికీ.. ఎన్నికల కమిషన్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని సిపిఐ నేత నారాయణ ప్రశ్నించారు. మోదీకి అనుకూలంగా ఎన్నికల ప్రణాళికలను సిద్ధం చేశారని నారాయణ విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీపై సంచలన సీఐపీ నేత నారాయణ ఆరోపణలు చేశారు. పొలిటికల్ ప్రచారంపై ఎన్నికల కమిషన్ ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆశ్చర్యకరంగా ఉందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రాజ్యాంగానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న మోదీ.. బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారని అన్నారు. గతంలో రాజాసింగ్ ఉత్తరప్రదేశ్ నుంచి బుల్డోజర్లు వస్తాయని అన్నారని.. ఇప్పుడు ప్రధాని మోదీ కూడా అలాంటి భాషనే మాట్లాడుతున్నారని విమర్శించారు నారాయణ. రాజ్యాంగాన్ని కూల్చడానికి బుల్డోజర్లతో నరేంద్ర మోడీ దాడి చేస్తున్నారంటూ తీవ్రపదజాలంతో విరుచుకుపడ్డారు. ఢిల్లీలో కేజీవ్రాల్‌ను చూసి మోదీ భయపడుతున్నారని.. అందుకే ఆయన్ను జైల్లో వేయించారని సీపీఐ నేత ఆరోపించారు. కక్షపూరితంగా, అప్రజాస్వామికంగా ప్రతిపక్ష నాయకులను టా÷-గ్గ్÷ట్ చేస్తున్నారని దుయ్యబట్టారు. భయంతోనే ప్రతిపక్ష పార్టీల ముఖ్యమంత్రులను జైల్లో పెట్టిస్తున్నారని నారాయణ ఆరోపించారు. బీజేపీకి 400 సీట్లు వస్తాయని ప్రచారం చేస్తున్నారని.. ఆ పార్టీకి 400 సీట్లు ఎక్కడి నుంచి వస్తాయని నారాయణ ప్రశ్నించారు. తెలంగాణలో బీఆర్ఎస్ చేసిన తప్పిదాల వల్లే బీజేపీ బలపడుతుందన్నారు. మోదీకి అనుకూలంగా ఉండే టీవీలోనే ఈసారి బీజేపీ 320 స్థానాలకు పైగా గెలుస్తారని చెబుతున్నారన్నారు. మోదీ ప్రభుత్వం పోవాలని దేశ వ్యాప్తంగా ప్రజల బలంగా కోరుకుంటు న్నట్లు నారాయణ చెప్పారు. దేశంలో అవినీతి లేదని ప్రధాని మోదీ చెబుతున్నారని.. కానీ, అన్నింట్లో అవినీతి రాజ్యమేలుతోందని నారాయణ ఆరోపించారు. గుజరాత్‌లో నరేంద్ర మోదీ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అదానీ ఒక గంజాయి స్మగ్లర్ అంటూ తీవ్ర ఆరోపణలు చేశారు నారాయణ. అదాని లాంటి వాళ్లకు కృత్రిమ లాభాలు సృష్టిస్తున్నారని అన్నారు. నేర సామ్రాజ్యానికి ప్రధాని మోదీ వెన్నుదన్నుగా ఉన్నారంటూ నారాయణ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల సందర్భంగా ఉన్నతాధికారులను మార్చారు గానీ.. కిందిస్థాయిలో మొత్తం వైసీపీ సామ్రాజ్యమే ఉందని సీపీఐ నాయకుడు నారాయణ వ్యాఖ్యానించారు. ఎన్నికల తరువాత గొడవలు జరుగుతుంటే.. ముఖ్య నాయకులు విదేశాలకు వెళ్లిపోవడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. వీరి ప్రవర్తన పూర్తిగా బాధ్యతారహితంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫలితాలు అన్నీ తారుమారుగా ఉంటాయని.. ముఖ్యమంత్రి ఎవరు కావాలనేది మోడీ డిసైడ్ చేస్తారని అన్నారు.

## ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

**మహబూబాబాద్,మే23(పీపుల్స్ మోటివేషన్):**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీ అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మేధావులు, గ్రాడ్యుయేట్లు మల్లన్నకు అత్యధిక మెజార్టీ ఇవ్వాలని అన్నారు. మల్లన్నను సోనియా, ఖర్గే ఎంపిక చేశారని.. తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన మంత్రి మాట్లాడారు. పోరాటం చేసే సత్తా కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఉందని నిరూపిద్దాం. అభ్యర్థి ఎవరైనా సరే పార్టీ ఆదేశాలను అమలు చేసే కార్యకర్తలు, నాయకులు ఉండటం కాంగ్రెస్ పార్టీ అదృష్టం. అధికార పార్టీ బెదిరింపులకు, కేసులకు భయపడకుండా ఒంటరి పోరాటం చేసిన వ్యక్తి మల్లన్న. మూడు జిల్లాల్లో ఉన్న ఎంఎల్ఏ లు మెజారిటీ ఇస్తాం అంటున్నారు.. మన డోర్నకల్ నియోజకవర్గం ఎక్కువ ఇవ్వాలన్నారు. మీరిచ్చిన మనో ధైర్యంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం కోసం మా వంతు కృషి చేస్తాం అని మంత్రి వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు మా రైతుల మనో ధైర్యం దెబ్బతీసే విధంగా మాట్లతున్నారని మంత్రి నాగేశ్వరరావు అన్నారు. అయినా సరే మొలకలు వచ్చిన ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించాం. గతంలో 45 రోజుల్లో రైతులకు డబ్బులేశారు. మేము 4 రోజుల్లో వేస్తున్నాం. సన్న వడ్లకు బోనస్ ఇచ్చాం. దొడ్డు వడ్లు కు కూడా బోనస్ ఇస్తామని తెలియచేస్తున్న. మల్లన్నకు మద్దతు ఇవ్వాలని పేర్కొన్నారు. మీరు ఎప్పటి లాగే గత ప్రభుత్వంను నిలదీసిట్లే తప్పు చేసిన ప్రభుత్వాన్ని నిలదీయాలని మల్లన్నను మంత్రి తుమ్మల కోరారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే రామచందర్ నాయక్, ఎమ్మెల్సి అభ్యర్థి తీన్మార్ మల్లన్న పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా సజావుగా ధాన్యం కొనుగోళ్లు

- **చిన్నచిన్న పొరపాట్లను పెద్దవిగా చూడరాదు**
- **7,172 సెంటర్లలో 39.51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు**
- **పౌరసరఫరాల కమిషనర్ డీఎస్ చౌహాన్**

**హైదరాబాద్,మే23(పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరుగుతున్నాయని పౌరసరఫరాల కమిషనర్ డీఎస్ చౌహాన్ పేర్కొన్నారు. అయితే పెద్ద సంఖ్యలో కొనుగోళ్లు జరిగినప్పుడు చిన్న చిన్న లోపాలు జరగడం సహజమని ఆయన అన్నారు. ధాన్యం కొనుగోళ్లపై చౌహాన్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లు దాదాపు పూర్తి కావొస్తోందన్నారు. ధాన్యం కొన్న తర్వాత రైతులకు డబ్బులు పడ్డాయా లేదా అనేది ప్రతీ సెంటర్ నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నాం. 7,172 సెంటర్‌లలో 39.51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం. తెలంగాణ బియ్యానికి మంచి బ్రాండ్ ఏర్పడింది. ఈ నేపథ్యంలో మరింత జాగ్రత్తలు తీసుకుంటున్నాం. కొనుగోలు కేంద్రాల వద్ద నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకున్నామని తెలిపారు. ధాన్యం తరుగు అనేది అవాస్తవం.. కొనుగోలు కేంద్రాల వద్ద క్లీనింగ్ మిషన్లు పెట్టాము. క్లీనింగ్ ఉన్న ధాన్యంలో ఒక్క కిలో కూడా కటింగ్ లేదు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకే ధాన్యం క్లీన్‌గా ఉండాలని ఆదేశాలు ఉన్నాయి. ధాన్యంలో మట్టి, చిన్న రాళ్ళు, డస్ట్ ఉంటే సమస్య వస్తుంది. బకాయిలు ఉన్న మిల్లర్లకు ధాన్యం ఇవ్వలేదు. కొంతమంది మిల్లర్ల వద్ద కోట్ల రూపాయలు పెండింగ్‌లో ఉన్నాయి. అందుకే వాళ్లకు ధాన్యం ఇవ్వలేదు. నీతినిజాయితీగా పని చేస్తున్నాం. మిల్లర్ల వద్ద డబ్బులు అధికారులు డబ్బులు తీసుకున్నారని ఆరోపణలు చేయడం సరికాదు. ఆధారాలుంటే నిరూపించాలన్నారు. మాపై అసత్య ఆరోపణలు చేయడం వల్ల మాకే కాదు రైతులకు కూడా ఇబ్బంది అవుతుంది. ఆధారాలు లేని అవాస్తవాలు ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని చౌహాన్ హెచ్చరించారు.

## బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం

- **25న తుఫానుగా మారే అవకాశాలు**
- **అండమాన్ దీవులకు విస్తరించిన నైరుతి**
- **వాతావరణ శాఖ వెల్లడి**

**హైదరాబాద్,మే23(పీపుల్స్ మోటివేషన్) :**

పశ్చిమ మధ్య, దక్షిణ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతుందని, శనివారం నాటికి మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం వాతావరశాఖ తెలిపింది. ఈ నెల 25న తూర్పు మధ్య బంగాళాఖాతంలో తుఫానుగా మారే అవకాశాలు ఉన్నాయని.. 26 నాటికి పశ్చిమ బెంగాల్ తీరానికి తుఫాను చేరుతుందని పేర్కొంది. బంగాళాఖాతంలోని మరిన్ని ప్రాంతాలకు నైరుతి రుతుపవనాలు విస్తరిస్తున్నాయి. దక్షిణ బంగాళాఖాతం, అండమాన్ నికోబార్ దీవుల్లో రుతుపవనాలు విస్తరించాయి. ఈ క్రమంలో తెలంగాణలో రాగల రెండురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది. గురువారం నుంచి శుక్రవారం ఉదయం వరకు నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భూపాలపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. శుక్రవారం నుంచి శనివారం ఉదయం వరకు భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, మహబూబ్‌నగర్, హన్మకొండ, జనగామ, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడే సూచనలున్నాయని చెప్పింది. ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశాలున్నాయని పేర్కొంది. ఇక శనివారం రాష్ట్రంలో పొడి వాతావరణం ఉండే అవకాశం ఉందని పేర్కొంది.

## బుద్ధుని సందేశం ఎప్పటికీ అవసరం

**బుద్ధపూర్ణిమ సందర్భంగా సిఎం రేవంత్ సందేశం**

**హైదరాబాద్,మే23(పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణలో బౌద్ధ బిక్షులకు తగిన గౌరవం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రాజ్యం, అధికారం ఉండి వాటిని కాదని 29 ఏళ్ల వయసులో శాంతి కోసం బుద్ధుడు ఆలోచించారన్నారు. రెండున్నర వేల సంవత్సరాలుగా బౌద్ధ సిద్దాంతం నిలబడి ఉందని ఉద్ఘాటించారు. సికింద్రాబాద్‌లోని మహా బుద్ధ విహార్‌ని గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గొప్ప క్షేత్రాన్ని సందర్శించిన అనుభూతి కలిగిందని తెలిపారు. ప్రతి పనిని ధ్యానంగా చేయాలన్న సూచనలో చాలా అర్థం ఉందని ఈ సూక్తిలో నుంచి ఎంతో స్ఫూర్తిని పొందారని చెప్పారు. ఏ పని అయినా తాను ఎంతో ధ్యానంగా చేస్తానని స్పష్టం చేశారు. ధ్యాన మందిరం కోసం స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ నుంచి నిధులు మంజూరు చేస్తానని అన్నారు. ఒక పాఠశాలను నిర్వహించాలని తాను కోరుతున్నానని చెప్పారు. సమాజంలో అసహనం, అసూయ పెరిగిపోతున్నాయని అన్నారు. సమాజంలో స్పర్థలు, ఉద్వేగాలు పెరిగేలా వాతావరణం నెలకొని ఉందన్నారు. బుద్ధుని సందేశం దేశానికి ఇప్పుడు ఎంతో అవసరమన్నారు. బుద్ధుడి సందేశాన్ని సమాజంలో ప్రతి ఒక్కరికి చేరవేయడానికి అవసరమైన సహాయాన్ని అందిస్తామని తెలిపారు. ఈ ప్రభుత్వం మీది... అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation



## బేబీజాన్‌లో కేక పుట్టించిన కీర్తి సురేశ్

మహానటి సినిమాతో తెలుగు, తమిళంతోపాటు వివిధ భాషల్లో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది కీర్తిసురేశ్. ఈ సినిమాతో నేషనల్ అవార్డు అందుకున్న కీర్తిసురేశ్  బాలీవుడ్ యాక్టర్ వరుణ్ ధవన్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న బేబీజాన్‌లో వన్ ఆఫ్ ది ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోందని తెలిసిందే. కాగా ఈ మూవీలో కీర్తిసురేశ్ బోల్డ్ లిప్‌లాక్ సీన్‌లో నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్న వార్త ఒకటి బీటౌన్‌గా హాట్ టాపిక్‌గా మారింది. బేబీ జాన్‌లో వామికా గబ్బి మరో హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రాన్ని కోలీవుడ్ డైరెక్ట్ కాలీస్ డైరెక్ట్ చేస్తుండగా.. జవాన్ డైరెక్టర్ అట్లీ నిర్మిస్తున్నాడు. షూటింగ్ దశలో ఉన్న ఈ మూవీ నుంచి ఇటీవలే విడుదల చేసిన ఫస్ట్ లుక్ ప్రేక్షకులను ఇంప్రెస్ చేస్తోంది. ఈ చిత్రాన్ని మే 31న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే ప్రకటించారు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రానున్న ఈ సినిమాకు థమన్ సంగీతం అందిస్తుండగా.. సినీ1 స్టూడియోస్, జియో స్టూడియోస్‌తో కలిసి ప్రియాఅట్లీ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. బేబీజాన్ కీర్తిసురేశ్ బాలీవుడ్ డెబ్యూ సినిమా కావడం విశేషం. ఈ భామ ప్రస్తుతం తమిళంలో నాలుగు సినిమాల్లో నటిస్తోంది.




## కాజల్ సత్యభామ సినిమా జూన్ 7కు వాయిదా

మే 31న సుమారు అరడజనుకు పైగా సినిమాలు విడుదలవుతాయయనుకుంటున్న సమయంలో  అందులో ఒక్కో సినిమా వాయిదా పడుతూ వస్తోంది. సుధీర్ బాబు నటించిన 'హరోం హర' మే 31న విడుదల కావాల్సి వుంది, కానీ ఇప్పుడు ఆ సినిమా జూన్ 14న విడుదలవుతుంది. ఇప్పుడు ఇంకో సినిమా కూడా విడుదల వాయిదా వేశారు. కాజల్ అగర్వాల్ పోలీసు పాత్రలో నటించిన 'సత్యభామ' సినిమా కూడా విడుదల వాయిదా పడింది. కొత్త విడుదల తేదీ జూన్ 7 అని అధికారికంగా ప్రకటించారు. మే 31న ఎక్కువ సినిమాలు విడుదలకి ఉండటంతో, అందరితోపాటుగా ఎందుకు పోటీ అని జూన్ 7 కి ఈ 'సత్యభామ' ని వాయిదా వేసినట్టు తెలుస్తోంది. అయితే ఈ సినిమా ప్రీ విడుదల వేడుక మాత్రం యధావిధిగా జరుగుతుందని చెపుతున్నారు. నందమూరి బాలకృష్ణ ప్రత్యేక అతిధిగా వచ్చి ఈ సినిమా ప్రీ విడుదల వేడుకలో పాల్గొంటారని చెప్పారు. 'భగవంత్ కేసరి' సినిమా విజయం తరువాత కాజల్ అగర్వాల్ చేస్తున్న సినిమా ఈ 'సత్యభామ'. సుమన్ చిక్కాల దర్శకుడు, నవీన్ చంద్ర ఒక ముఖ్యమైన పాత్రలో కనపడనున్నాడని తెలుస్తోంది. కాజల్ అగర్వాల్ ఇందులో ఒక పవర్ ఫుల్ పోలీసు పాత్రలో నటించింది. ఈ చిత్ర ప్రచారాలు విరివిగానే చేస్తున్నారు, కాజల్ ఈ సినిమాని తన వ్యక్తిగతంగా తీసుకొని మరీ ప్రచారాలు చేస్తున్నట్టుగా వినికిడి. 'మేజర్' లాంటి అద్భుతమైన సినిమాకి దర్శకత్వం వహించిన, శశికిరణ్ తిక్క ఈ సినిమాకి సమర్పకుడు, అలాగే కథనం కూడా అందిస్తున్నారు.

## ఓటిటిలోకి విశాల్ రత్నం మూవీ




తమిళ నటుడు విశాల్ చాలా రోజులు తర్వాత 'రత్నం' అంటూ ఊరమాస్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. సింగం చిత్రాల ఫేమ్ హరి ఈ సినిమాకు దర్శకత్వం వహించగా ప్రియా భవానీ శంకర్ కథానాయికగా నటించింది. ఈ సినిమాను తెలుగు, తమిళ భాషల్లో వరల్డ్ వైడ్‌గా ఏప్రిల్ 26న విడుదల చేయగా.. బాక్సాఫీస్ వద్ద మోస్తరు విజయం అందుకుంది. అయితే ఈ చిత్రం విడుదలై నెల రోజులు కూడా కాకముందే ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్‌లో ఈ సినిమా ప్రస్తుతం తెలుగు, తమిళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతుంది. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు బోర్డర్ బ్యాక్ డ్రాప్‌లో ఈ సినిమా స్టోరీ ఉండగా.. సముద్రఖని, యోగిబాబు, గౌతమ్ వాసుదేవ్ మీనన్ తదితరులు ఈ చిత్రంలో కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రానికి నేషనల్ అవార్డు విన్నర్ దేవిశ్రీప్రసాద్ సంగీతం అందించాడు.




## దేవర ఫియర్ సాంగ్‌కు 50 మిలియన్లకుపైగా వ్యూస్

జూనియర్ ఎన్టీఆర్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న ప్రాజెక్ట్ దేవర చిత్రానికి  కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నాడు. పాన్ ఇండియా స్థాయిలో వస్తోన్న ఈ మూవీ రెండు భాగాలుగా విడుదల కానుండగా.. దేవర పార్టు 1 అక్టోబర్ 10న గ్రాండ్‌గా విడుదల కానుంది. కాగా దేవర నుంచి ఇటీవలే ఫియర్ సాంగ్‌ను లాంఛ్ చేశారు. అనిరుధ్ రవిచందర్ కంపోజ్ చేసిన ఈ పాట నెట్టింట గూస్‌బంప్స్ తెప్పిస్తోంది. ఫియర్ సాంగ్ యూట్యూబ్‌లో ఇప్పటిరకు 50 మిలియన్లకుపైగా వ్యూస్‌తో టాప్ వన్ ప్లేస్‌లో ట్రెండింగ్ అవుతోంది. ఫిషింగ్ హార్బర్ విలేజ్, పోర్ట్ మాఫియా నేపథ్యంలో వస్తోన్న దేవర గ్లింప్స్ ఇప్పటికే నెట్టింటిని షేక్ చేస్తోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ భామ జాన్వీకపూర్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ భామకు దేవర తెలుగు డెబ్యూ ప్రాజెక్ట్. దేవర పార్టు 1 డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్‌ను పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్ దక్కించుకుంది. కాగా మేకర్స్ చాలా రోజుల క్రితం లాంఛ్ చేసిన దేవర ఒరిజినల్ సౌండ్ ట్రాక్ స్టన్నింగ్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో సెగలు పుట్టిస్తోంది. దేవరలో బాలీవుడ్ యాక్టర్ సైఫ్ అలీఖాన్ భైర పాత్రలో నటిస్తుండగా.. ప్రకాశ్ రాజ్,౯÷న్ టామ్ ఛాకో, శ్రీకాంత్, మురళీ శర్మ ఇతర కీ రోల్స్ పోషిస్తున్నారు. మల్టీ లింగ్యువల్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై సుధాకర్ మిక్కిలినేని, కొనరాజు హరికృష్ణ, కల్యాణ్ రామ్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com